- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శుక్రవారం
20-11-2026

సంపుటి : 01 సంచిక :236 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 236 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

2035 నాటికి ప్రపంచంలోనే
అతిపెద్ద మతంగా ఇస్లాం.

- క్రైస్తవ మతాన్ని అధిగమించనున్న ముస్లిం జనాభా
- ప్యూ పరిశోధనా సంస్థ నివేదికలో కీలక అంచనాలు
- అధిక సంతానోత్పత్తి రేటే జనాభా పెరుగుదలకు ప్రధాన కారణం
- 2020లో 2.02 బిలియన్లుగా ఉన్న ముస్లింల సంఖ్య
- 2035 నాటికి 2.57 బిలియన్లకు చేరుతుందని అంచనా
- హిందువులు, యూదుల జనాభా వాటా తగ్గే అవకాశం
- బౌద్ధుల సంఖ్యపై తూర్పు ఆసియా జనాభా క్షీణత ప్రభావం
- 2070 నాటికి అత్యధిక ముస్లిం జనాభా కలిగిన దేశంగా పాకిస్థాన్



బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస..

- మహమ్మద్ యూనస్ ఇంటికి నిప్పు
- అవామీ లీగ్ బంద్ పిలుపుతో దేశవ్యాప్తంగా ఉద్రిక్తత
- ఘర్షణల్లో నలుగురి మృతి.. ఢాకాలో వరుస బాంబు పేలుళ్లు
- చటోగ్రామ్‌లో యూనస్ పూర్వీకుల ఇంటికి నిప్పు
- గ్రామీణ్ బ్యాంకు శాఖలపైనా దాడులు
- 28 జిల్లాల్లో నాటు బాంబుల పేలుళ్లు.. వాహనాల దహనం
- ఢాకాలో 24 గంటల్లో 565 మంది అరెస్టు
- ఆడియో, వీడియో ఆధారాలతో నిందితులపై చర్యలకు ప్రభుత్వం సిద్ధం





భారత్ ఇప్పుడు సరికొత్త ఆట ఆడుతోంది

- దేశానికి కొత్త లక్ష్యాలు.. కొత్త నిబంధనలు: ప్రధాని మోదీ
- 'వికసిత్ భారత్--2047: వాయిస్ ఆఫ్ యూత్' కార్యక్రమం ప్రారంభం
- విపక్షాల వ్యవహారశైలిని 'గ్రాండ్ థెఫ్ట్ ఆటో'తో పోల్చిన ప్రధాని
- సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శ
- నకిలీ దృశ్యాలతో వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని ఆరోపణ
- రాజకీయ శత్రుత్వంతో దేశ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు
- రాబోయే 25 ఏళ్లు దేశ చరిత్రలో కీలకం

ఆరు నూరైనా..
మళ్లీ మేమే!

సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు
- కేసీఆర్ రాజకీయ చరిత్ర అంతా వెన్నుపోట్లమయమే
- తెలంగాణ సెంటిమెంట్‌తో ఉద్యమకారులను మోసం చేశారు
- సొంత చెల్లికే న్యాయం చేయలేని నాయకుడు కేసీఆర్
- కేసీఆర్, హరీశ్ ఆస్తుల లెక్కలు బయటపెడతా
- మా వాళ్లలో కొందరికి వెర్రికుక్క కరిచినట్లుంది
- చెడంతా మైక్‌లో.. మంచంతా నా చెవిలో చెబుతున్నారు
- తెలంగాణ నీళ్లను ఏపీకి పోనిచ్చే ప్రసక్తే లేదు
- సిద్దిపేట అభివృద్ధికి రూ.550 కోట్లు కేటాయించాం
- మెడికల్ కళాశాలకు మదన్‌మోహన్ పేరు పెడతాం
- అసెంబ్లీకి వస్తే కేసీఆర్ దండాలన్నీ బయటపెడతా
- 2029లోనూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే తీసుకొస్తా



సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, 2029లోనూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో గురువారం జరిగిన బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఉద్యమకారులను మోసం చేసి, కుటుంబ సభ్యులకు పదవులు కట్టబెట్టుకున్నారని ఆరోపించారు. సిద్దిపేట అభివృద్ధికి రూ.550 కోట్లు కేటాయించామని, వైద్య కళాశాలకు మదన్‌మోహన్ పేరు పెడతామని ప్రకటించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడతామని, కేసీఆర్ అసెంబ్లీకి వస్తే గత పాలనలో జరిగిన వ్యవహారాలన్నీ బయటపెడతానని వ్యాఖ్యానించారు.



ఫిబ్రవరి 24 నుంచి
ఇంటర్ పరీక్షలు

- మార్చి 20 వరకు పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 24న ప్రథమ సంవత్సరం.. 25న ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం
- రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు
- జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకే సమయపాలన
- ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు ద్వితీయ సంవత్సరం సైన్స్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు ప్రథమ సంవత్సరం సైన్స్ ప్రాక్టికల్స్
- జనవరి 29న ప్రథమ సంవత్సరం ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్ష
- జనవరి 30న ద్వితీయ సంవత్సరం ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్ష

హైదరాబాద్,
రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 24 నుంచి మార్చి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. జనరల్, ఒకేషనల్ విభాగాల విద్యార్థులకు రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు గురువారం పరీక్షల తేదీలను వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 24న ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మరుసటి రోజు, ఫిబ్రవరి 25 నుంచి

-మిగతా 3 లో



అణు యుద్ధాన్ని ఎవరూ
గెలవలేరు

- అలాంటి యుద్ధం ఎప్పటికీ జరగకూడదు
- ట్రంప్, జిన్‌పింగ్, పుతిన్ 'పీస్ డిక్లరేషన్'
- చైనాలోని షెన్‌జెన్‌లో తొలి త్రైపాక్షిక భేటీ
- 90 నిమిషాల పాటు కొనసాగిన మూడు దేశాధినేతల చర్చలు
- అణ్వాయుధాల వ్యాప్తి నిరోధానికి అంగీకారం

పెళ్లిళ్ల సీజన్‌లో భారత
ఆర్థిక వ్యవస్థకు సరికొత్త జోష్!

- దేశవ్యాప్తంగా రూ.7.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని సీఏఐటీ వెల్లడి
- ఒక్క ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనే రూ.2.5 లక్షల కోట్ల మేర లావాదేవీల అంచనా
- కొనుగోళ్లలో రూ.1.2 లక్షల కోట్లతో బంగారు ఆభరణాలదే అగ్రస్థానం
- వేదికలు, హోటళ్లు, మండపాల ద్వారా మరో రూ.60 వేల కోట్ల ఆదాయం

నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 వరకు 52 లక్షల వివాహాలు





రోత భాష
ఏందీ రేవంత్?

- కరువు, కన్నీళ్లతో బాధపడుతుంటే చిల్లర మాటలతో చిందులా?
- జై తెలంగాణ అనలేని ఉద్యమ ద్రోహికి అమరవీరుల గురించి మాట్లాడే అర్హత లేదు
- ప్రతి నియోజకవర్గం సిద్దిపేట, సిరిసిల్లలా గర్జించి కాంగ్రెస్‌కు సమాధి కట్టడం ఖాయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి , సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్,
సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, సాగునీటి సమస్యలను పట్టించుకోకుండా సీఎం బాధ్యతారహితమైన భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. కరువు, కన్నీళ్లతో ప్రజలు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి చిల్లర మాటలతో చిందులు తొకడం ఏందని ప్రశ్నించారు.

-మిగతా 3 లో



యువ భారత్..

- ప్రతి నలుగురిలో ఒకరు 24 ఏళ్లలోపువారే!
- 147 కోట్ల జనాభాలో 26 శాతం మంది యువతే
- 147.66 కోట్లకు చేరిన భారత జనాభా
- చైనాను దాటి ప్రపంచంలోనే అగ్రస్థానంలో భారత్
- 15--64 ఏళ్ల మధ్య వయసువారు 69 శాతం
- 65 ఏళ్లు పైబడినవారు 8 శాతం మాత్రమే
- పురుషుల సగటు ఆయుర్దాయం 82 ఏళ్లు
- మహిళల సగటు ఆయుర్దాయం 85 ఏళ్లు
- ఐక్యరాజ్య సమితి నివేదికలో ఆసక్తికర విషయాలు వెల్లడి

నీటి వాటాలో రాజీపడే
ప్రసక్తే లేదు!

తెలంగాణ హక్కుల కోసం అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తాం



- కృష్ణా జలాల్లో 70 శాతం వాటా సాధించేందుకు పోరాటం
- రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- నాగార్జునసాగర్ నుంచి నీటి తరలింపును అడ్డుకున్నాం
- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది కేసీఆర్ ప్రభుత్వమే
- రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలను పరిశీలిస్తాం
- పార్టీ అధిష్ఠానం దృష్టికి పరిణామాలు వెళ్లాయి
- తగిన సమయంలో పార్టీ పరంగా నిర్ణయాలు తీసుకుంటాం

హైదరాబాద్,
తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటా విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతోంది. రాష్ట్ర హక్కుల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ నుంచి నీటి తరలింపును అడ్డుకునేందుకు

-మిగతా 3 లో

పుట్టిన తేదీకి ఆధార్ కార్డ్ ధ్రువపత్రం కాదు'



న్యూఢిల్లీ **నవంబర్19(మహాప్రభ)**

ఆధార్ కార్డు వ్యక్తి పుట్టిన తేదీని ధ్రువీకరించే పత్రం కాదని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. ఆధార్ చట్టం ఓ వ్యక్తి ఆధార్ సంఖ్యను ఆ వ్యక్తి గుర్తింపు రుజువుగా మాత్రమే గుర్తిస్తుందని తెలిపింది.కార్డ్ హోల్డర్ సమర్పించిన ధ్రువపత్రాలు లేదా స్వీయ ప్రకటన ఆధారంగా ఆ వ్యక్తి జనన తేదీ నమోదవుతుందని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) 2018లో జారీ చేసిన ఆఫీస్ మెమొరాండం చెప్తున్నదని వివరించింది.

భారతీయులకు మలేషియా షాక్

-జనవరి 1 నుంచి వీసా ఫ్రీ ఎంట్రీ నిలిపివేత



కౌలాలంపూర్ నవంబర్19(మహాప్రభ)

భారతీయులకు మలేషియా మరో షాక్ ఇచ్చింది. ఇప్పటి వరకు భారతీయులకు కల్పిస్తున్న వీసా రహిత ప్రవేశాన్ని 2027 జనవరి 1 నుంచి నిలిపివేస్తున్నట్టు మలేసియా ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. ఇన్ని రోజులు మలేసియాకు వెళ్లే భారతీయులకు 30 రోజుల వీసా మినహాయింపు ఉండేది.ప్రయాణికులు చేరుకోవడానికి మూడు రోజుల ముందుగా మలేసియా డిజిటల్ అరైవల్ కార్డ్‌లో నమోదు చేసుకుంటే సరిపోయేది. ఈ వీసా మినహాయింపును 2023 డిసెంబర్ 1న ప్రవేశపెట్టగా.. 2026 చివరి దాకా పొడిగించారు. జనవరి 1 నుంచి మలేసియాకు వెళ్లే భారతీయులు ప్రయాణానికి ముందే చెల్లుబాటయ్యే వీసా తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నది.

ధోవల్‌కు సమన్లు పంపండి : న్యూయార్క్ కోర్టు



వాషింగ్టన్ నవంబర్19(మహాప్రభ)

ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ దాఖలు చేసిన సివిల్ కేసులో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, రిసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్(రా) మాజీ అధిపతి సమంత్ గోయల్‌కు సమన్లు జారీ చేయాలని అమెరికా ఫెడరల్ కోర్టు ఒకటి ఆదేశించింది.ఢిల్లీలోని కోర్టుల ద్వారా వీరికి సమన్లు, న్యాయపత్రాలు పంపించాలని సూచించింది. 'రా' సహకారంతో తన హత్యకు ధోవల్ ప్రణాళిక రూపొందించారని పన్నూన్ ఆరోపించారు.

రోహింగ్యాలపై మయన్మార్‌ది మారణహోమమే



ది హేగ్ (నవంబర్19(మహాప్రభ)

: రోహింగ్యాల నరమేధానికి పాల్పడిన దోషి మయన్మార్ అని ఐక్య రాజ్య సమితి అత్యున్నత న్యాయస్థానం అయిన ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసీజే) గురువారం తీర్పు చెప్పింది. 2017లో నిర్వహించిన సైనిక చర్యలో సుమారు 10,000 మంది మైనారిటీ రోహింగ్యాలను చంపినట్లు నిర్ధారించింది.హింస కారణంగా పారిపోయిన రోహింగ్యాలు తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేందుకు అనుమతించాలని మయన్మార్‌ను ఆదేశించింది.

హిమాచల్ కాంగ్రెస్ సర్కార్ గంజాయి సాగు

-సాగుకు రెండు లైసెన్స్‌లు జారీ

-ప్రభుత్వ, రైతుల ఆదాయం కోసమేనన్న సీఎం సుఖు

-మండిపడుతున్న పౌరులు



ధర్మశాల, నవంబర్19(మహాప్రభ)

: తీవ్ర ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతున్న కాంగ్రెస్ పాలనలోని హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం గంజాయి సాగుకు రెండు లైసెన్స్‌లను జారీ చేసింది. నియంత్రిత గంజాయి సాగు కోసం 2026-27 ఆర్థిక సంవత్సరానికి రెండు లైసెన్స్‌లు జారీ చేసినట్టు ప్రకటించింది. రాష్ట్ర ఆదాయం పెంచడంతోపాటు రైతుల ఆదాయాన్ని అధికం చేసేందుకు ఈ సాగును ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొంది. కాంగ్రా జిల్లాలో అనుమతి పొందిన విత్తన సరఫరాదారునికి ఒక లైసెన్స్ జారీ చేయగా, పరిశోధన కోసం సోలన్ జిల్లాలోని నౌని డాక్టర్ వైఎస్ పర్మార్ యూనివర్సిటీ ఆఫ్ హార్టికల్చర్ అండ్ ఫారెస్ట్రీకి రెండో లైసెన్స్ ఇచ్చారు. అయితే, ఈ విధానం ద్వారా ఏటా ఎంత ఆదాయం వస్తుందన్న అంచనాను ప్రభుత్వం ఇంకా రూపొందించలేదు.మరింత మందికి లైసెన్స్‌లు ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం అనుమతి పొందిన విత్తనాల సరఫరా, క్యానబిస్ సాగు, తయారీ, ప్రాసెసింగ్, నిల్వ, పరిశోధన, విశ్లేషణ వంటి కార్యకలాపాలకు అర్హులైన దరఖాస్తుదారులకు లైసెన్స్‌లు జారీ చేస్తామని సుఖు తెలిపారు. చట్టబద్ధ గంజాయి సాగు ద్వారా ప్రభుత్వ ఆదాయం, సెస్ గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నదని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే జారీ చేయాల్సిన లైసెన్స్‌ల సంఖ్య ఖరారై, వాటిని మంజూరు చేసిన తర్వాతే వాస్తవ ఆదాయాన్ని అంచనా వేయగలమని చెప్పారు. ప్రభుత్వ ఆదాయంతోపాటు రైతుల ఆదాయాన్ని ఎలా పెంచాలన్న అంశంపైనా ఈ చర్చలు జరిగాయని, అనంతరం చట్టబద్ధ, నియంత్రిత గంజాయి సాగు ప్రారంభానికి అవసరమైన విధాన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యను అటు విపక్షాలతో పాటు పలు ప్రజా సంఘాలు, పౌరులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గంజాయి సాగును చట్టబద్ధం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్‌లో ఇంకెన్ని దిగజారుడు నిర్ణయాలు తీసుకుంటుందోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు

తిని, తాగి, ఎంజాయ్ చేసే సంస్కృతి మనది కాదు

పాడుపును పెంచాలి

ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ నవంబర్19(మహాప్రభ)

మన దేశ సంస్కృతి పొదుపుపైనే ఆధారపడి ఉందని, తినడం, తాగడం, వినోదం మన ధోరణి ఎంతమాత్రం కాదని ప్రధాని నరేంద్ర మోదీ తన మంత్రివర్గ సభ్యులతో పేర్కొన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే పేదరికం నుంచి బయటపడిన పౌరులు తిరిగి అదే పరిస్థితిలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మోదీ పలు అంశాలను ప్రస్తావించారు. 2011 -- 2023 మధ్య సుమారు 50 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు.కేవలం వారిని పేదరికం నుంచి తీసుకువస్తే సరిపోదని, తిరిగి వారు దానిలో కూరుకుపోకుండా పొదుపును ప్రోత్సహించడం ముఖ్యమని ఆయన తెలిపారు. దీనికి నిరంతర ప్రయత్నాలు అవసరమన్నారు. నక్సలిజం మళ్లీ తలెత్తకుండా నిరంతర చర్యలు కొనసాగించాలని, మంత్రులు, అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దని హెచ్చరించారు. మాదకద్రవ్యాల ముప్పు, అంతర్గత భద్రత కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

మోదీపై విచారణను కాంగ్రెస్ నేతలే అడ్డుకున్నారు!



బెంగళూరు నవంబర్19(మహాప్రభ)

యూపీఏ ప్రభుత్వ హయాంలో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీపై విచారణను కాంగ్రెస్‌లోని కొందరు నేతలే అడ్డుకున్నారని ఆ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎం వీరప్ప మొయిలీ ఆరోపించారు. ఈ నిర్ణయం అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తీసుకున్నది కాదని స్పష్టం చేశారు.ఆ పరిణామాల వల్లే ఇప్పుడు కాంగ్రెస్ నష్టపోతున్నదని వ్యాఖ్యానించారు. మంగళవారం బెంగళూరులో సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2009-2011 మధ్య కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో సోహ్రాబుద్దీన్ షేక్ నకిలీ ఎన్‌కౌంటర్ కేసు విచారణను మొయిలీ ప్రస్తావించారు

వీసా, మాస్టర్‌కార్డ్ ఖాతాదారుల డాటా చోరీ

న్యూయార్క్ నవంబర్19(మహాప్రభ)

అంతర్జాతీయ ఆర్థిక సంస్థలైన వీసా, మాస్టర్‌కార్డ్, జేపీ మోర్గాన్ చేజ్ ఖాతాదారులకు సంబంధించిన కొంత సమాచారం సైబర్ దాడి బారినపడింది. ఈ మూడు సంస్థలకు సేవలందించే థర్డ్ పార్టీ సంస్థలపై హ్యాకర్లు దాడి చేసినట్లు వెల్లడైంది.జేపీ మోర్గాన్ ఖాతాదారుల పేర్లు, ఈ మెయిల్ చిరునామాలతో కూడిన మార్కెటింగ్ సమాచారం హ్యాకర్ల చేతికి చిక్కి ఉండవచ్చని తెలిపింది. మాస్టర్ కార్డ్ ప్రత్యేక ప్రయోజన పథకంలో ఉన్న కొందరు ఖాతాదారుల ఈ మెయిల్ వివరాలు బయటపడినట్లు పేర్కొంది.

తమిళనాడు పెట్టుబడుల సమాచారం ఏపీకి లీక్

-గైడెన్స్ తమిళనాడు సంస్థలో 15 మంది అధికారులపై వేటు

-ఆరోపణలను ఖండించిన ఏపీ



చెన్నై, నవంబర్19(మహాప్రభ)

తమిళనాడు పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ గైడెన్స్ తమ సంస్థలోని 15 మంది సీనియర్ అధికారులను తొలగించినట్టు తెలిసింది. రాష్ట్ర పెట్టుబడులకు సంబంధించిన అత్యంత గోప్యమైన సమాచారాన్ని పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చేరవేశారన్నది వీరిపై ప్రధానమైన ఆరోపణ. ఈ వ్యవహారం రాజకీయ వివాదంగా మారుతున్నది. దీనిపై దర్యాప్తు కొనసాగుతున్నట్టు తెలిసింది. తమిళనాడులో పెట్టుబడులను ఆకర్షించే ప్రభుత్వ సంస్థ గైడెన్స్ తమిళనాడు' లో కీలక సమాచారం లీక్ అయిందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న కంపెనీలతో ప్రభుత్వం జరిపిన చర్చలు, పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించిన రహస్య వివరాలు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ అధికారులకు చేరాయన్న అనుమానంతో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం 15 మంది ఉన్నతాధికారులను తొలగించినట్లు వార్తలు వెలువడ్డాయి.తొలగించిన వారిలో ముగ్గురు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పనిచేస్తున్నట్లు వెల్లడికావడంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి. అయితే, ఏ సమాచారం లీక్ అయింది? ఎన్ని పెట్టుబడులు ప్రభావితమయ్యాయనే విషయాలు వెల్లడి కాలేదు.ఈ వ్యవహారంపై డీఎంకే నేత టీఆర్‌బీ రాజా తీవ్రంగా స్పందించారు. ఎంతోమంది నిపుణుల కృషితో ఏర్పాటైన సంస్థను ప్రస్తుత ప్రభుత్వం వివాదాల్లోకి లాగుతోందని విమర్శించారు. ఈ ఆరోపణలపై టీవీకే, సీఎం విజయ్ కార్యాలయం స్పందించలేదు. తమిళనాడు నుంచి గోప్య పెట్టుబడి సమాచారాన్ని పొందడంలో తమ పాత్ర ఉందన్న ఆరోపణలను ఆంధ్రప్రదేశ్ తోసిపుచ్చింది. అధికార తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఈ ఆరోపణలను ఖండించారు.

4 రాఫెల్స్ తగ్గాయ్..

- ఆపరేషన్ సిందూర్ తర్వాత తగ్గిన ఆ విమానాల సంఖ్య

-ఐఏఎఫ్ వద్ద 32 విమానాలే

-'ఫ్లైట్ గ్లోబల్' సంచలన వార్త



న్యూఢిల్లీ, నవంబర్19(మహాప్రభ)

భారత్ వద్ద ప్రస్తుతం 32 రాఫెల్ యుద్ధ విమానాలు మాత్రమే క్రియాశీల సేవల్లో ఉన్నాయని బ్రిటన్‌కు చెందిన విమానయాన రంగ పత్రిక 'ఫ్లైట్‌గ్లోబల్' సంచలన విషయాలు వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్థాన్-భారత్ మధ్య ఘర్షణలు ముగిసి 18 నెలలు గడిచిన క్రమంలో ఈ సంస్థ తాజాగా విడుదల చేసిన వరల్డ్ ఎయిర్ ఫోర్సెస్ డైరెక్టరీ ప్రకారం.. ఫ్రాన్స్ నుంచి భారత్ కొనుగోలు చేసిన 36 రాఫెల్ యుద్ధ విమానాల్లో నాలుగు తగ్గి 32 మాత్రమే మనవద్ద ఉన్నట్టు వెల్లడించింది. ఫ్లైట్‌గ్లోబల్ 2026 ఎడిషన్‌లో ఈ సంఖ్యను 36 నుంచి 35కు తగ్గించింది. దృశ్య ఆధారాలతో నిర్ధారణ అయిన ఒక విమాన నష్టాన్ని మాత్రమే అప్పట్లో పరిగణనలోకి తీసుకుంది. ఇతర విమానాలను కూల్చివేశామంటూ పాకిస్థాన్ చేసిన వాదనలను ధ్రువీకరించనవిగా పేర్కొంది. తాజా గణాంకాల్లో మాత్రం క్రియాశీల విమానాల సంఖ్య మరో మూడుకు తగ్గించి 32కు చేర్చింది. సిరియం సైనిక విమానాల డాటాబేస్ ఆధారంగా ఈ వివరాలను రూపొందించారు. దీంతో రాఫెల్ యుద్ధ విమానాల సంఖ్యపై మరోసారి చర్చ ప్రారంభమైంది. భారత వైమానిక దళం వద్ద సుఖోయ్ విమానాల సంఖ్యను కూడా ఈ సంస్థ తాజా నివేదికలో తగ్గించి చూపింది. భారత్ మొత్తం 272 విమానాలను కొనుగోలు చేయగా, ప్రమాదాల్లో 14 విమానాలను కోల్పోయి 258 మాత్రమే ఉన్నట్టు తాజా నివేదిక తెలిపింది.

2035 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద మతంగా ఇస్లాం.



న్యూఢిల్లీ:
ప్రపంచ జనాభా ముఖచిత్రంలో రాబోయే దశాబ్దాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయని ప్యూ పరిశోధనా సంస్థ నివేదిక అంచనా వేసింది. 2035 నాటికి క్రైస్తవ మతాన్ని అధిగమించి ఇస్లాం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మతంగా అవతరించే అవకాశం ఉందని పేర్కొంది. రెండు మతాల్లోనూ జనాభా పెరుగుతున్నప్పటికీ, ముస్లింల సంఖ్య వేగంగా వృద్ధి చెందుతుండటమే ఈ మార్పునకు ప్రధాన కారణమని వివరించింది. మత మార్పిడుల కంటే అధిక సంతానోత్పత్తి రేటే ముస్లిం జనాభా పెరుగుదలలో కీలక పాత్ర పోషిస్తోందని ప్యూ సీనియర్ జనాభా శాస్త్రవేత్త కాన్రాడ్ హ్యాకెట్ తెలిపారు. 2020--2025 మధ్య ముస్లిం మహిళల్లో సగటు సంతానోత్పత్తి రేటు 3.1గా ఉండగా, క్రైస్తవ మహిళల్లో 2.5గా నమోదైంది. ఇతర మతాల మహిళల్లో ఈ రేటు 1.6గా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. 2020 నాటికి ప్రపంచవ్యాప్తంగా 2.27 బిలియన్ల క్రైస్తవులు, 2.02 బిలియన్ల ముస్లింలు ఉన్నారు. 2035 నాటికి ముస్లింల సంఖ్య 2.57 బిలియన్లకు, క్రైస్తవుల సంఖ్య 2.52 బిలియన్లకు చేరవచ్చని అంచనా వేసింది. 2070 నాటికి ముస్లిం జనాభా 3.6 బిలియన్లు దాటవచ్చని, క్రైస్తవుల సంఖ్య సుమారు 3 బిలియన్లకు చేరవచ్చని పేర్కొంది. హిందువులు, యూదుల సంఖ్య పెరిగినా ప్రపంచ జనాభాలో వారి వాటా తగ్గే అవకాశం ఉందని తెలిపింది. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో జనాభా క్షీణత బౌద్ధుల సంఖ్యపై ప్రభావం చూపనుందని వివరించింది. అమెరికా, కెనడాల్లో క్రైస్తవుల ప్రాబల్యం తగ్గుతూ, ఏ మతానికీ చెందని వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. ప్రస్తుత జనాభా పోకడలు కొనసాగితే 2070 నాటికి అత్యధిక ముస్లిం జనాభా కలిగిన దేశంగా పాకిస్థాన్ మొదటి స్థానంలో నిలవవచ్చని, భారత్ రెండో స్థానానికి చేరవచ్చని పేర్కొంది. ఇవన్నీ ప్రస్తుత జనాభా ధోరణుల ఆధారంగా రూపొందించిన అంచనాలేనని గమనించాలి.

బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస..



ఢాకా:
నిషేధిత అవామీ లీగ్ దేశవ్యాప్త బంద్‌కు పిలుపునివ్వడంతో బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పలు ప్రాంతాల్లో ఘర్షణలు, బాంబు పేలుళ్లు, వాహనాల దహనం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ హింసాత్మక పరిణామాల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రాజధాని ఢాకాలో వరుస బాంబు పేలుళ్లు కలకలం రేపాయి. చట్టోగ్రామ్‌లో మాజీ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పూర్వీకుల ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. పలు ప్రాంతాల్లో గ్రామీణ్ బ్యాంకు శాఖలపైనా దాడులు జరిగాయి. పశ్చిమ నరైల్ జిల్లాలో అవామీ లీగ్ శ్రేణులు జరిపిన దాడిలో అధికార బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు స్థానిక నాయకులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. దేశంలోని దాదాపు 28 జిల్లాల్లో డజన్ల కొద్దీ నాటు బాంబులు పేలినట్లు, పలు వాహనాలకు నిప్పంటించినట్లు సమాచారం. హింసాత్మక ఘటనల నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఢాకాలో గత 24 గంటల్లో మాజీ విద్యాశాఖ మంత్రి నూరుల్ ఇస్లాం నహీద్‌తో సహా 565 మందిని అదుపులోకి తీసుకున్నారు. అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించేందుకు ఆడియో, వీడియో ఆధారాలను పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి సలాహుద్దీన్ అహ్మద్ తెలిపారు. మరోవైపు పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని రెహమాన్ అవామీ లీగ్‌ను ఉగ్రవాద సంస్థగా అభివర్ణించారు. ఫాసిస్టు శక్తులు మళ్లీ పుంజుకోకుండా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. 2024 విద్యార్థుల ఉద్యమంపై అణచివేతకు సంబంధించిన కేసులో మాజీ ప్రధాని షేక్ హసీనాకు ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించి ఏడాది పూర్తయిన సందర్భంగా అవామీ లీగ్ ఈ బంద్‌కు పిలుపునిచ్చింది. ప్రస్తుతం భారత్‌లో ఉన్న హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ కోరుతున్న నేపథ్యంలో తాజా పరిణామాలు ఆ దేశంలో రాజకీయ, భద్రతాపరమైన ఉద్రిక్తతలను మరింత పెంచాయి.

ఫిబ్రవరి 24 నుంచి ఇంటర్ పరీక్షలు
(మొదటి తరువాయి)

ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదలవుతాయి. రెండు సంవత్సరాల విద్యార్థులకు నిర్దిష్ట సమయాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 20 వరకు పరీక్షల ప్రక్రియ కొనసాగనుంది. విద్యార్థులు ముందుగానే పరీక్షల తేదీలను గుర్తించుకొని, అందుకు అనుగుణంగా చదువును ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని అధికారులు సూచిస్తున్నారు.ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రథమ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు కొత్త పరీక్షా విధానం ప్రకారం ఫిబ్రవరి 11 నుంచి 18వ తేదీ వరకు ప్రాక్టికల్స్ జరగనున్నాయి. ఈ పరీక్షలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ కళాశాలల ద్వారా పరీక్షల సమయాలు, ఏర్పాట్ల వివరాలను తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షల తేదీలను కూడా బోర్డు ప్రకటించింది. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు జనవరి 29న, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జనవరి 30న ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. వార్షిక పరీక్షలకు ముందుగానే ఆంగ్ల ప్రాక్టికల్స్ పూర్తిచేసేలా షెడ్యూల్ రూపొందించారు. దీంతో విద్యార్థులకు ప్రాక్టికల్, రాత పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తగిన సమయం లభించనుంది. ఇంటర్ వార్షిక పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు, పరీక్షా కేంద్రాలు, హాల్‌టికెట్ల తదితర సమాచారాన్ని బోర్డు తదుపరి వెల్లడించనుంది. విద్యార్థులు బోర్డు ప్రకటించే అధికారిక సూచనలను గమనిస్తూ పరీక్షలకు సన్నద్ధం కావాలని అధికారులు తెలిపారు.

అణు యుద్ధాన్ని ఎవరూగెలవలేరు

షెన్‌జెన్
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చైనాలోని షెన్‌జెన్‌లో తొలిసారి త్రైపాక్షిక సమావేశం నిర్వహించారు. 90 నిమిషాలపాటు సాగిన ఈ భేటీ అనంతరం 'డిక్లరేషన్ టువార్డ్స్ పీస్' పేరుతో నాలుగు అంశాల ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఐక్యరాజ్యసమితిని మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు చేపట్టాలని, ప్రపంచదేశాల ప్రయోజనాల కోసం శుద్ధి చేసిన చమురు ఉత్పత్తి, సరఫరాను పెంచాలని నిర్ణయించారు. అణు యుద్ధాన్ని ఎవరూ గెలవలేరని, అణ్వాయుధాల ముప్పును తగ్గించేందుకు, వాటి వ్యాప్తిని నిరోధించేందుకు చర్చలు జరుపాలని అంగీకరించారు.అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తన అధికార పరిధిని దుర్వినియోగం చేయరాదని స్పష్టంచేశారు. రెండో ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత మూడు దేశాలపై ఉందని జిన్‌పింగ్ పేర్కొన్నారు. వివాదాలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఉక్రెయిన్ యుద్ధంపై ట్రంప్, పుతిన్ చర్చించారు. అయితే భవిష్యత్తులో ఈ తరహా సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పుతిన్ తెలిపారు. విభేదాలున్న దేశాలతో చర్చలకు దూరంగా ఉండటం వల్ల సమస్యలు పరిష్కారం కావని ట్రంప్ వ్యాఖ్యానించారు

రోత భాష ఏంట్రీ రేవంత్?
(మొదటి తరువాయి)

తెలంగాణలో నీళ్ల దోపిడీ జరుగుతుంటే నిద్ర నటిస్తూ, వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్న వారిపై నిందలు మోపడం ఏమిటని గురువారం ఎక్స్‌లో ఘాటుగా స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత విస్మరించి, సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జై తెలంగాణ అని అనలేని ఉద్యమద్రోహి రేవంత్‌రెడ్డికి తెలంగాణ అమరవీరుల గురించి మాట్లాడే అర్హత ఎకడిదని ప్రశ్నించారు.

పథకాలకు పాతర.. అవినీతి జాతర

నిన్న సిరిసిల్ల, నేడు సిద్దిపేటలో పనికిమాలిన ప్రేలాపనలు చేయడం మినహా ముఖ్యమంత్రి రాష్ట్రానికి చేస్తున్న మేలు ఏమిటని కేటీఆర్ విమర్శించారు. బాధ్యతగల ముఖ్యమంత్రి ప్రజలకు నాలుగు మంచి పనులు, మంచి మాటలు చెప్పాలని, కానీ రేవంత్‌రెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పథకాలకు పాతరేస్తూ, అవినీతి జాతర కొనసాగిస్తూ అబద్దాలు, అరుపులతో ఇంకెన్నాళ్లు కాలం వెళ్లదీస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం దగ్గరపడిందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి నియోజకవర్గం సిద్దిపేట, సిరిసిల్ల తరహాలో గర్జించి కాంగ్రెస్‌కు సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు. ఆత్మగౌరవం లేని ఢిల్లీ బానిసలు ఉద్యమ శిఖరం కేసీఆర్‌ను దూషించి పైశాచికానందం పొందడం తప్ప మరేమీ చేయలేరని విమర్శించారు. కేసీఆర్‌ను కల్పవృక్షంగా అభివర్ణిస్తూ, రేవంత్‌రెడ్డి ఒక కలుపు మొక అంటూ విమర్శించారు.

ఆరు నూరైనా..మళ్లీ మేమే!

- రాష్ట్రంలో మరోసారి ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం
- బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు
- కేసీఆర్ రాజకీయ చరిత్ర అంతా వెన్నుపోట్లమయమే
- తెలంగాణ సెంటిమెంట్‌తో ఉద్యమకారులను మోసం చేశారు
- సొంత చెల్లికే న్యాయం చేయలేని నాయకుడు కేసీఆర్
- కేసీఆర్, హరీశ్ ఆస్తుల లెక్కలు బయటపెడతా
- మా వాళ్లలో కొందరికి వెర్రికుక్క కరిచినట్లుంది
- చెడంతా మైక్‌లో.. మంచంతా నా చెవిలో చెబుతున్నారు
- తెలంగాణ నీళ్లను ఏపీకి పోనిచ్చే ప్రసక్తే లేదు
- సిద్దిపేట అభివృద్ధికి రూ.550 కోట్లు కేటాయించాం
- మెడికల్ కళాశాలకు మదన్‌మోహన్ పేరు పెడతాం
- అసెంబ్లీకి వస్తే కేసీఆర్ దందాలన్నీ బయటపెడతా
- 2029లోనూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే తీసుకొస్తా



సిద్దిపేట,
ఆరు నూరైనా.. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం. రాష్ట్రంలోనూ మరోసారి అధికారంలోకి వచ్చేది ప్రజా ప్రభుత్వమే. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు. 2034 వరకు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుంది. సిద్దిపేట నుంచి కాంగ్రెస్ విజయ ప్రస్థానం ప్రారంభం కావాలి. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించే బాధ్యత ప్రజలు తీసుకోవాలి. పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలో నిర్వహించిన బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావుపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ రాజకీయ చరిత్ర అంతా వెన్నుపోట్లమయమేనని నేను చెబుతున్నా. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు, తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు వెన్నుపోటు రాజకీయాలే చేశారు. సింగిల్ విండో ఎన్నికల్లో తొలిసారి కేసీఆర్‌కు పోటీ చేసే అవకాశం కల్పించింది మదన్‌మోహన్. 1983 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన కేసీఆర్‌కు రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పించిన వారిని ఇప్పుడు మర్చిపోయారు. తెలంగాణ ఉద్యమంలో తన వెంట నడిచిన నాయకులకు ఏం చేశారు? ఉద్యమకారుల్లో ఎంతమందికి పదవులు ఇచ్చారు? ఎంతమందిని ఆదుకున్నారు? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని ఉద్యమకారులను మోసం చేశారు. కుటుంబ సభ్యులకు పదవులు కట్టబెట్టి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆస్తులు కూడబెట్టుకున్నారు. కొడుకు, కూతురు, అల్లుడు, ఇతర కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చుకున్నారు. కానీ తెలంగాణ కోసం పోరాడిన వారికి ఏం మిగిలింది? కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించిందో ప్రజలకు సమాధానం చెప్పాలి. సొంత చెల్లికే న్యాయం చేయలేని నాయకుడు కేసీఆర్ అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మా పార్టీలోని కొందరు నేతల వ్యవహారశైలి కూడా బాధ కలిగిస్తోంది. ప్రభుత్వంలో ఏదైనా లోపం ఉంటే నా దృష్టికి తీసుకురావాలి. ప్రభుత్వం చేసిన మంచి పనులను మాత్రం ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కానీ కొంతమందికి ఏమైందో తెలియదు.. వెర్రికుక్క కరిచినట్లుగా వ్యవహరిస్తున్నారు. చెడంతా మైక్‌లో చెబుతున్నారు.. మంచిని మాత్రం నా చెవిలో చెబుతున్నారు. ఈ పద్ధతి మార్చుకోవాలి. పార్టీ నేతలు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. తాను మరో రెండేళ్లపాటు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. హరీశ్‌రావు ఆస్తులపై కూడా రేవంత్‌రెడ్డి ప్రశ్నలు సంధించారు. ఒకప్పుడు రాజకీయంగా అవకాశాలు లేని పరిస్థితి నుంచి ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకునే స్థాయికి ఎలా చేరుకున్నారు? ఫామ్‌హౌస్‌లు, వందల ఎకరాల భూములు ఎక్కడి నుంచి వచ్చాయి? అని నిలదీశారు. హరీశ్‌రావును కాపాడిన కుటుంబాల పరిస్థితి ఏమిటో కూడా ప్రజలు గమనించాలని అన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్‌ను బలహీనపరిచేందుకు గతంలో కుట్రలు చేశారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నల్గొండ, పాలమూరు, ఖమ్మం జిల్లాల సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు సమయంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నారు. కాళేశ్వరం నిర్మాణానికి దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ప్రాజెక్టు దెబ్బతిన్నది. ప్రాజెక్టు కూలిపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం సంబంధం? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యత అని, రాష్ట్రానికి రావాల్సిన నీటిని వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి మాట్లాడే ముందు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలి. చంద్రబాబుతో రాజకీయంగా విభేదించింది తెలంగాణ హక్కుల కోసమే. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎవరితోనైనా పోరాడతాం. తెలంగాణ నీళ్లను ఏపీకి పోనిస్తానా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఏపీ కార్పొరేట్ కళాశాలలకు వ్యతిరేకంగా గతంలో ఉద్యమాలు చేసిన హరీశ్‌రావు ఇప్పుడు వాటికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సిద్దిపేట అభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.550 కోట్లు కేటాయించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మదన్‌మోహన్ సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఆయన పేరును మరుగునపరిచేందుకు కేసీఆర్, హరీశ్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. సిద్దిపేట వైద్య కళాశాలకు మదన్‌మోహన్ పేరు పెట్టాలని నిర్ణయించామని, త్వరలోనే ఆదేశాలు జారీ చేస్తామని ప్రకటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పన్నుల రూపంలో వచ్చిన రూ.20 లక్షల కోట్లు, ప్రాజెక్టుల పేరుతో చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, సభకు వస్తే నీళ్లు, భూములు, మద్యం వ్యవహారాలపై ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వస్తే కేసీఆర్, హరీశ్‌రావుల వ్యవహారాలన్నీ బయటపెడతానని హెచ్చరించారు. సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి. ఇక్కడి నుంచి కాంగ్రెస్ నాయకుడిని గెలిపిస్తే మంత్రి పదవి ఇచ్చే బాధ్యత నాది. 2029లోనూ రెండోసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తాం. తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందిస్తాం. సిద్దిపేటను కాంగ్రెస్‌కు అడ్డాగా మారుస్తాం అని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

నీటి వాటాల్లో రాజీపడే ప్రసక్తే లేదు!
(మొదటి తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడింది. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగానికి జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణకు కీలకమైన ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు పక్కనపెట్టింది. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా సాధించలేకపోయింది. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఇప్పుడు నీటి హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, ఆర్డీఎస్ ఆధునీకరణ, డిండి ప్రాజెక్టులకు గతంలో ప్రాధాన్యం ఇచ్చి ఉంటే సాగునీటి విస్తీర్ణం మరింత పెరిగేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. కేటీఆర్ కొత్త నాటకాలకు తెరతీస్తున్నారని, బీఆర్ఎస్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలను తప్పుదోవ పట్టించలేరని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న లోపాలను జాతీయ డ్యామ్ భద్రతా సంస్థకు చెందిన నిపుణులు గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడుతూ దేవాలయాలుగా నిలిచాయని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ నేతలు రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్ చేసిన వ్యాఖ్యలపైనా మహేష్‌కుమార్ గౌడ్ స్పందించారు. వారి వ్యాఖ్యలను పరిశీలిస్తామని, ఈ పరిణామాలపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించిందని తెలిపారు. తగిన సమయంలో పార్టీ పరంగా నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొత్త పార్టీ ఇన్‌చార్జి సందీప్ నిబద్ధత కలిగిన నాయకుడని పేర్కొన్నారు.

యువ భారత్..

న్యూఢిల్లీ
ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్న భారత్‌లో యువత వాటా గణనీయంగా ఉందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి నివేదిక వెల్లడించింది. దేశ జనాభాలో 26 శాతం మంది 10 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్నవారేనని తెలిపింది. అంటే ప్రతి నలుగురిలో ఒకరు 24 ఏళ్లలోపు వారే. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి విడుదల చేసిన ప్రపంచ జనాభా స్థితిగతుల నివేదికలో దేశ జనాభా, వయో విభజన, ఆయుర్దాయం, మహిళల స్థితిగతులకు సంబంధించిన పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. నివేదిక ప్రకారం భారత్ జనాభా 147.66 కోట్లకు చేరింది. దేశ జనాభా రెట్టింపు కావడానికి సుమారు 81 ఏళ్లు పడుతుందని అంచనా వేసింది. జనాభాలో 0--14 ఏళ్ల మధ్య వయసున్నవారు 24 శాతం ఉండగా, 10--19 ఏళ్ల మధ్య వయసున్నవారు 17 శాతంగా ఉన్నారు. 15--64 ఏళ్ల మధ్య వయసున్నవారు 69 శాతంగా ఉన్నారు. 65 ఏళ్లు పైబడినవారి వాటా 8 శాతంగా నమోదైంది. ప్రపంచ జనాభాలో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 141.29 కోట్ల జనాభాతో చైనా రెండో స్థానంలో ఉంది. భారతీయుల ఆయుర్దాయంలోనూ మహిళలు ముందున్నారు. పురుషుల సగటు ఆయుర్దాయం 82 ఏళ్లుగా ఉండగా, మహిళలది 85 ఏళ్లుగా నివేదిక పేర్కొంది. కుటుంబం, సంతానానికి సంబంధించిన అంశాలపైనా నివేదిక వివరాలు వెల్లడించింది. 35--39 ఏళ్ల మధ్య వయసున్న సంతానం లేని వారిలో 85 శాతం మంది తల్లిదండ్రులు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. మరోవైపు మహిళలపై భాగస్వాముల హింస కొనసాగుతున్నదని పేర్కొంది. గత ఏడాది భాగస్వాముల నుంచి హింసను ఎదుర్కొన్న మహిళలు 22.3 శాతంగా ఉన్నట్లు వెల్లడించింది. మహిళల్లో అక్షరాస్యత పెరుగుతున్నప్పటికీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య సాంకేతిక వసతుల వినియోగంలో వ్యత్యాసం కనిపిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో 77.6 శాతం మంది మహిళలకు ఫోన్లు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ వాటా 57.4 శాతంగా ఉంది. యువత అధికంగా ఉన్న భారత్‌కు ఇది జనాభాపరమైన అవకాశంగా నిలుస్తున్నప్పటికీ, వారికి నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య వసతులు కల్పించడం కీలకమని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.



భారత్ ఇప్పుడు సరికొత్త ఆట ఆడుతోంది



న్యూఢిల్లీ:
దేశం ఇప్పుడు పాత పద్ధతులను దాటి సరికొత్త లక్ష్యాలు, కొత్త నిబంధనలతో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 'వికసిత్ భారత్--2047: వాయిస్ ఆఫ్ యూత్' కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ఆయన.. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల వ్యవహారశైలిపై విమర్శలు గుప్పించారు. వారి తీరును ప్రముఖ వీడియో గేమ్ 'గ్రాండ్ థెఫ్ట్ ఆటో'తో పోల్చారు. వీడియో గేమ్‌లో ఆటగాడు ఏదైనా చేయవచ్చని, తనకు నచ్చినట్లు వస్తువులను లాక్కోవడం, విధ్వంసం సృష్టించడం వంటి చర్యలకు పాల్పడవచ్చని మోదీ పేర్కొన్నారు. అదే తరహాలో కొందరు వ్యక్తులు సాంకేతికతను ఉపయోగించుకుని తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని ఆరోపించారు. నకిలీ దృశ్యాల ద్వారా వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీస్తూ, స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారని విమర్శించారు. రాజకీయ శత్రుత్వంతో దేశ మనోధైర్యాన్ని, ఐక్యతను దెబ్బతీసేందుకు కొన్ని పార్టీలు హద్దులు దాటుతున్నాయని వ్యాఖ్యానించారు. భారత్ ఇప్పుడు సరికొత్త ఆట ఆడుతోందని, దేశంలోని ప్రతి యువకుడు కొత్త ఆశయాలు, లక్ష్యాలతో ఆలోచించాలని ప్రధాని సూచించారు. రాబోయే 25 ఏళ్లు దేశ చరిత్రలో అత్యంత కీలకమైన అమృతకాలమని పేర్కొన్నారు. 2047లో స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్లు, విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమక్షంలో దేశ నిర్మాణానికి అవసరమైన వినూత్న ఆలోచనలను ప్రత్యేక అంతర్జాల వేదిక ద్వారా పంచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

పెళ్లిళ్ల సీజన్‌లో భారత ఆర్థిక వ్యవస్థకు సరికొత్త జోష్!

న్యూఢిల్లీ:
భారతదేశంలో మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న పెళ్లిళ్ల సీజన్ దేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊపును తీసుకురానుంది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 వరకు కేవలం 25 రోజుల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా సుమారు 52 లక్షల వివాహాలు జరగనున్నాయని అంచనా. వీటి ద్వారా ఏకంగా రూ.7.5 లక్షల కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు నమోదవుతాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) అంచనా వేసింది. ఈ ముహూర్తాల సీజన్.. రిటైల్, తయారీ, ఆతిథ్యం, రవాణా రంగాలకు అతిపెద్ద చోదక శక్తిగా మారనుందని వ్యాపారుల సమాఖ్య వెల్లడించింది. పెళ్లిళ్లు కేవలం శుభకార్యాలుగానే కాకుండా వ్యాపారులు, తయారీదారులు, ఎంఎస్ఎంఈలు, చేతివృత్తుల కళాకారులు, సేవా రంగాలకు అండగా నిలిచే భారీ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందాయని సీఏఐటీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ స్పష్టం చేశారు. ఒక్క ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోనే దాదాపు 5 లక్షల వివాహాలు జరగనుండగా, అక్కడ ఏకంగా రూ.2.5 లక్షల కోట్ల మేర వ్యాపారం సాగుతుందని అంచనా వేశారు. ఈ మొత్తం రూ.7.5 ల



భూనిర్వాసితుల కడగండ్లు తీర్చేనా?



నాడు నిర్వాసితుల కోసం నిరాహార దీక్ష..నేడు వారి సమస్యలపై మౌనం ఎందుకు? నాడు కన్నీళ్లు తుడుస్తానన్నారు..నేడు కష్టాలు కనిపించడం లేదా? ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మాట..అధికారంలో ఉన్నపుడు మరో మాటా? మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ బాధితుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి వైఖరికి కాలమే సాక్ష్యం! నాడు నిర్వాసితుల కోసం ఆయన రోడ్డెక్కారు.. నిరాహార దీక్షలు చేశారు..ప్రభుత్వాన్ని నిలదీశారు. నేడు ముఖ్యమంత్రి హోదాలో అదే బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఆయనపై ఎంతో ఉన్నది. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి స్వయంగా నిర్వాసితుల పక్షాన చాలా డిమాండ్లు చేశారు. అప్పటి ప్రభుత్వం భూసేకరణ కోసం తీసుకొచ్చిన జీవో 123ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని, వివిధ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని అన్నారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికీ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2019లో టీపీసీసీ ప్రెసిడెంట్ హోదాలో గజ్వేల్‌లో రైతుల కోసం నిరాహార దీక్ష చేస్తున్న ఆ పార్టీ నాయకుడు నర్సారెడ్డికి ఆయన మద్దతు తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడిగా గజ్వేల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్‌రెడ్డి మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ ప్రాజెక్టుల నిర్వాసితుల సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంటే మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ బాధితుల సమస్యలు రేవంత్‌రెడ్డికి కొత్తగా తెలిసినవి కావు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ విడుదల చేసిన అభయహస్తం మ్యానిఫెస్టోలో కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ప్రభావితమైన రైతులకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నది. 2013 భూసేకరణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, భూసేకరణ పరిహారాన్ని సమీక్షిస్తామని హామీ ఇచ్చింది. అసైన్డ్, పోడు భూములకు కూడా పట్టా భూములతో సమానంగా పరిహారం అందిస్తామని తెలిపింది. ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ హామీల్లో చోటు సంపాదించాయి. ఇప్పుడు అవే హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం తెలంగాణ సాగునీటి చరిత్రలో కీలక ఘట్టం. ఈ ప్రాజెక్టు ద్వారా అనేక ప్రాంతాలకు సాగు, తాగునీరు అందుతున్నప్పటికీ, ఇందుకోసం తమ భూములు, ఇండ్లు, గ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితుల జీవితాల్లోనూ అభివృద్ధి కనిపించాలి. గత ప్రభుత్వ హయాంలో మల్లన్నసాగర్‌కు సంబంధించి దాదాపు 90 శాతం పునరావాసం, పునఃస్థాపన పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ నాయకులతో పాటు పోరాటం చేస్తున్న ముంపు బాధితుల సంఘం నాయకులు కూడా పేర్కొంటున్నారు. 2025 ఫిబ్రవరిలో బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు సైతం 90 శాతం ఆర్‌అండ్‌ఆర్ పనులు పూర్తయ్యాయని, కేవలం 10 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆ మిగిలిన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నది. అర్హులైన నిర్వాసితులకు పరిహారం, ఇండ్ల స్థలాలు, పునరావాస ప్రయోజనాలు అందించాలి. ఒక్కో కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి అధికారులతో సమీక్షించి పరిష్కరించాలి. ఇప్పటికే మల్లన్నసాగర్ నిర్వాసితుల పరిహారం, పునరావాస ప్రయోజనాల విషయంలో న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. 2026 సెప్టెంబర్‌లో హైకోర్టు తొగుట, రాంపూర్ ప్రాంతాలకు చెందిన కొందరు చిన్న, సన్నకారు రైతుల పిటిషన్లపై విచారణ సందర్భంగా అర్హులకు పునరావాస, పునఃస్థాపన ప్రయోజనాలు నిరాకరించరాదని స్పష్టం చేసింది. వారి అర్హతలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ పరిణామాలు.. నిర్వాసితుల సమస్యలు ఇంకా పూర్తిగా ముగియలేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. నాడు ప్రశ్నించిన నాయకుడే..నేడు పరిష్కరించాల్సిన పాలకుడు! ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. గతంలో తాను డిమాండ్ చేసిన పరిహారం, పునరావాసం, నిర్వాసితుల హక్కులకు సంబంధించిన అంశాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వం మీదనే ఉన్నది. సీఎం నేడు సిద్దిపేటకు వస్తున్న నేపథ్యంలో మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ నిర్వాసితుల సమస్యలు మరోసారి చర్చకు వస్తున్నాయి. ఈ పర్యటనలో మల్లన్నసాగర్, రంగనాయకసాగర్‌తో పాటు ఇతర ప్రాజెక్టుల నిర్వాసితులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమగ్ర నివేదిక తెప్పించుకోవాలి. అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి గడువు నిర్ణయించాలి. బాధితులతో నేరుగా మాట్లాడి వారికి స్పష్టమైన భరోసా కల్పించాలి. ముఖ్యమంత్రి హోదాలో ఏటిగడ్డ కిష్టాపూర్‌లో నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి తన పూర్వపు మాటలకు కార్యరూపం ఇస్తారా? లేదా? వేచిచూడాలి.

నాగసన్ పల్లి ఉమా కేదారేశ్వర స్వామీ ఆలయంలో శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామీ ప్రత్యేక పూజలు



పాపన్నపేట నవంబర్19(మహాప్రభ)
పాపన్నపేట మండల పరిధిలోనీ నాగసానిపల్లి గ్రామంలో వెలసిన శ్రీఉమా కేదారేశ్వర క్షేత్రంలో గురువారం రోజు రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరు దేవాలయాలలో దీపం వెలిగించడం వల్ల పరమేశ్వరునికి సంపూర్ణ కృప దక్కుతుందన్నారు. భక్తితో మనం చేసే పూజల వల్ల భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. కార్తీక మాసంలో నిత్యం పూజలు చేయడం వల్ల మనకు మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. స్వామివారికి శ్యాంసుందర్ శర్మ,రామ్ శర్మ దంపతులు పాదపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారి దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ శర్మ,శ్యాంసుందర్ శర్మ రామ్ శర్మ,సందీప్ శర్మ, సంతోష్ కుమార్,ఆనంద్ కుమార్,చంద్రశేఖర్, సత్యనారాయణ,పార్థ నర్సింలు గుప్తా,మైపాల్ రెడ్డి,మాధవరెడ్డి పల్లె సాయిబాబా,మహేందర్ గుప్తా, పార్థ శ్రీనివాస్ గుప్తా,ఎర్రం రమేష్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

నాగ్సాన్‌పల్లిలో సీజ్ చేసిన ఇసుకకు ఈ నెల 25న బహిరంగ వేలం



పాపన్నపేట నవంబర్ 19(మహాప్రభ)
పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచి సీజ్ చేసిన ఇసుకకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పాపన్నపేట తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారుగత నెల అక్టోబర్ 26న పాపన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగ్సాన్‌పల్లి శివారులో అక్రమంగా తరలించిన సుమారు 39 క్యూబిక్ మీటర్ల (13 ట్రాక్టర్లు) ఇసుకను గుర్తించి సీజ్ చేశారు. అనంతరం ఆ ఇసుకను గ్రామ పాలన అధికారి సంరక్షణలో ఉంచారు. మెదక్ మైన్స్ అండ్ జియాలజీ అధికారుల సూచనల మేరకు ఈ నెల 25వ తేదీన ఉదయం 11:00 గంటలకు నాగ్సాన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల గిర్దావార్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు తహసీల్దార్ పాపన్నపేట పేరు మీద రూ. 10,000/- డిమాండ్ డ్రాఫ్ట్ (డి డి) తీయాల్సి ఉంటుంది.ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4:00 గంటల లోపు సంబంధిత డిమాండ్ డ్రాఫ్ట్‌ను తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి. గడువు లోపు డీడీ సమర్పించిన వారు మాత్రమే ఈ నెల 25న జరిగే వేలం పాటలో పాల్గొనడానికి అర్హులు. బహిరంగ వేలంలో అత్యధిక ధర పాడిన వారికి ఇసుకను కేటాయిస్తారు. విజేతలు పూర్తి వేలం మొత్తాన్ని చెల్లించిన తర్వాత ఇసుకను స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. వేలం దక్కని వారికి వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే వారి డిమాండ్ డ్రాఫ్ట్‌లను తిరిగి ఇచ్చేస్తారు

రాంరెడ్డిపల్లి గ్రామంలో కొత్త పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ లపంగి నరసింహ.



దేవరకొండ డివిజన్ నవంబర్ 18 (మహాప్రభ)
మర్రిగూడ మండల పరిధిలో నీ రామ్ రెడ్డి పల్లి గ్రామంలో బుధవారం మునుగోడుఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిక్యాంపు కార్యాలయంలోరాంరెడ్డిపల్లి గ్రామానికిచెందినలబ్ధిదారులకు చేయూత పింఛన్లను గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, పేదలు, వృద్ధులు, వికలాంగులకు చేయూత పింఛన్లు ఎంతో భరోసానిస్తాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మున్నయ్య, సెక్రెటరీ నాజీరా,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులువెన్నమనేని రవీందర్ రావు, కాంగ్రెస్ మండల సెక్రెటరీ రావుల రాములు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్,రాంరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కారింగు నర్సింహా, వార్డు సభ్యులు పగిళ్ల యాదమ్మ, పగిళ్ల శంకర్, లపంగి మహేందర్, వలపుహైమాభాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

త్రినేత్ర హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

-హోటల్ నిర్వాహకుడు జటావత్ సాయికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



దేవరకొండ నవంబర్ 19 మహా ప్రభ)
దేవరకొండ పట్టణంలోని తాటికొల్ ఎక్స్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన త్రినేత్ర హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా హోటల్‌ను ప్రారంభించి, నిర్వాహకుడు జటావత్ సాయికుమార్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభించిన త్రినేత్ర హోటల్ ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, వినియోగదారుల ఆదరణ పొందాలని, వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.స్థానికంగా యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారికి ప్రోత్సాహం అందించాలని, వారి అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, హనుమంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రైయిస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, హనుమంతు సాయి చంద్ర, గుద్దేటి మాధవి సత్యం, కొర్ర రామ్ సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాపన్నపేట మండలం నుండి సిద్దిపేట సీఎం సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు



పాపన్నపేట, నవంబర్ 19(మహాప్రభ)
సిద్దిపేటలో గురువారం రోజు నిర్వహించనున్న సీఎం బహిరంగ సభకు పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం మరియు భారత మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నేడు సిద్దిపేటలో ఘనంగా జరగనున్నాయి. ఈరెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. దీనితో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపేట నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతుగా, సీఎం సభను విజయవంతం చేయడానికి మన మండలం నుండి అందరూ తరలి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈబస్సు యాత్రలో మండల సర్పంచులు,ఉప సర్పంచులు,జిల్లా నాయకులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, ఎస్సీ సెల్ చైర్మన్,మైనార్టీ సెల్ చైర్మన్, మండల కార్యవర్గం,మండల యువజన సంఘాల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో బయలు దేరి వెళ్ళారు.

మహిళా సంఘాలకు సొంత భవనాలు.. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు

-కోయిల్ సాగర్, చిన్న రాజమూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం.. మహిళా సాధికారత, విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పర్యటన

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 19 మహాప్రభ
దేవరకద్ర: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలో పర్యటించారు. దేవరకద్ర మండలంలోని కోయిల్ సాగర్, చిన్న రాజమూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.
కోయిల్ సాగర్‌లో మహిళా సంఘం భవనం, మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం కోయిల్ సాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు సొంత భవనం అందుబాటులోకి రావడంతో సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సంఘటితంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మెరుగైన వసతి కలగనుంది. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. దీంతో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది.
ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించారు. వారి చదువులు, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.
చిన్న రాజమూర్‌లో మహిళా సంఘం భవనం ప్రారంభం.. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు
అనంతరం చిన్న రాజమూర్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి సాధించేందుకు అవసరమైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా వివరించారు.
తదుపరి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.
గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత.. ప్రజల అవసరాలే ప్రాతిపదిక
మహిళా సంఘాలకు మెరుగైన వసతులు కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడం, గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం వంటి అంశాలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా ముందుకు తీసుకెళ్లే దిశగా పర్యటనలు కొనసాగిస్తున్నారు.మహిళలకు ఆత్మగౌరవంతో కూడిన వేదికలు, విద్యార్థులకు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం, గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం. మహిళా సాధికారతకు ప్రోత్సాహం, విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చేపట్టిన ఈ పర్యటన స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతను చాటిచెప్పింది.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

-ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

దేవరకొండ నవంబర్ 19(మహాప్రభ)

ఆసుపత్రిలో వైద్య సేవలు, వసతులపై ఆరా.. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు అందజేశారు భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, ఇతరులకు ఎమ్మెల్యే స్వయంగా అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం కలిగిందన్నారు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని, పేదలు, బడుగు బలహీన వర్గాల



అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన నినాదం, దేశ రక్షణ రంగంలో తీసుకున్న కీలక నిర్ణయాలు ఆమె పాలనా దార్శనికతకు నిదర్శనమని అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె ఆశయాలను స్మరించుకుంటూ పేదలకు, నిరుపేద రోగులకు సేవ చేయడం అభినందనీయమని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఎమ్మెల్యే స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు, వైద్య పరికరాలు, మందుల లభ్యత తదితర అంశాలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అవసరమైన వైద్య సేవలు, ఆసుపత్రి వసతులపై సంబంధిత వైద్యులను, ఉన్నతాధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలని, వైద్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, చికిత్స కోసం వచ్చే పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు.

ఇందిరమ్మ ఆశయాలే స్ఫూర్తిగా. మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుదాం!

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యాసారపు అంజమ్మ శుభాకాంక్షలు



పెద్దవంగర నవంబర్ 19 (మహాప్రభ)

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పెద్దవంగర మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యాసారపు అంజమ్మ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆమె పేర్కొన్నారు. ధైర్యం, దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలతో దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఇందిరాగాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో సమాన హక్కులు, గౌరవం సాధించుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఇందిరాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, మహిళా సాధికారత, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, ప్రజాసేవే పరమావధిగా ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యాసారపు అంజమ్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆమెకు ఘన నివాళులర్పించారు.

బీఆర్ఎస్ పోరాటంతోనే నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మేలుకొలుపు.

దేవరకొండ డివిజన్ నవంబర్ 19 (మహా ప్రభ)

గుర్రంపోడు మండలంలో నెలకొన్నకరువుపరిస్థితులు, నాగార్జున సాగర్ నీటి సమస్య సమస్య, కొత్త పెన్షన్ల మంజూరు తదితర ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంనిర్లక్ష్యంగావ్యవహరిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పీజీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రజాసమస్యలపైబీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేసూ ప్రభుత్వాన్ని నిలదీయడంతోనే నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హరీష్ రావు తదితర నాయకులు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాటం చేస్తున్నప్పటికి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని పీజీఆర్ విమర్శించారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలుఇచ్చిందని,వృద్ధుల పెన్షన్లను రూ.2,000 నుంచి రూ.4,000కు పెంచుతామని వికలాంగులకునెలకురూ.6,000 పెన్షన్ అందిస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రైతులకు రైతు భరోసా,



రైతుబీమాఅమలుచేస్తామని, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి సకాలంలో కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ.ఆహామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.అదేవిధంగా చదువుకునే మహిళలకు స్కూటర్లు అందిస్తామని, ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించి వారి కుటుంబాలను ఆదుకుంటామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారని, కానీ నేటికీ ఆ హామీల అమలుపై స్పష్టత లేకపోవడంతోవిద్యార్థినులు,మహిళలు, ఆటో డ్రైవర్లు నిరాశకు గురవుతున్నారని అన్నారు. కొత్తగా పెళ్లైన మహిళలకుతులంబంగారం ఇస్తామని చెప్పిన హామీ కూడాఅమలుకునోచుకోలేదని విమర్శించారు.రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర, కొనుగోలు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని దీంతోరైతులుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రంపోడు మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులు, సాగునీటి సమస్యలపై ప్రభుత్వం తక్షణమేస్పందించి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,ప్రతిపక్షం ప్రశ్నిస్తున్నప్పుడు సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని పీజీఆర్ మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని, వికలాంగులకు రూ.6,000 పెన్షన్, రైతులకు గిట్టుబాటు ధర, మహిళలకుస్కూటర్లు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అనుమతుల పేరిట భారీ బ్లాస్టింగ్..

- హైవే పక్కన, స్కూల్, డబుల్ బెడ్ రూం ఇళ్లకు ముప్పు!



రామాయంపేట, నవంబర్ 19 (మహాప్రభ)

రైతుల పంట పొలాల్లో మైనింగ్ కు అనుమతులు ఇవ్వడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. http://S.No 1421 లోని వ్యవసాయ భూముల్లో మైనింగ్ టెండర్ వేసి బ్లాస్టింగ్ చేస్తే చుట్టుపక్కల ఉన్న మోడల్ స్కూల్, డబుల్ బెడ్ రూం ఇళ్లు మరియు హైవేకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా అనుమతులు లేకుండా కంకర మిషన్లు బ్లాస్టింగ్ చేయడంతో రైతులు ఫిర్యాదు చేయగా అధికారులు చర్యలు తీసుకొని మూసివేయించారు. మళ్లీ అదే తరహాలో పొలాల పక్కన బ్లాస్టింగ్ కు సిద్ధమవడంపై రైతులు మండిపడుతున్నారు.

రైతుల వినతి:

మా భూములు http://S.No 1421 లో ఉన్నాయి. ప్రతి ఏటా పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నాం. పట్టా పాస్ బుక్, 1బీ లు అన్నీ ఉన్నాయి. మా భూముల్లో ఎలాంటి గుట్టలు లేవు. అయినా రెవెన్యూ అధికారులు వాస్తవాలు చూడకుండా చీజ ఇచ్చి, మైనింగ్ శాఖ వారు ఆన్ లైన్ లో టెండర్ వేశారు. దీనిపై విచారణ జరిపి టెండర్ ను రద్దు చేసి మా భూములను కాపాడాలని కోరుతున్నాం. ఈ మేరకు ఈరోజు రైతులు వీ=నా గారికి వినతిపత్రం అందజేశారు.

S.No 1421 లో మైనింగ్ టెండర్ రద్దు చేయాలి

-పంట పొలాల్లో బ్లాస్టింగ్ వద్దు.. స్కూల్, డబుల్ బెడ్ రూం ఇళ్లకు ముప్పు.. రైతుల ఆవేదన

పుట్టినరోజు వేడుకకు పచ్చదనం పరిమళం!

-వెన్నెల జన్మదినం సందర్భంగా గురుకుల ప్రాంగణంలో రావి మొక్క నాటిన కుటుంబ సభ్యులు, ప్రముఖులు

--ప్రకృతికి చేసే సేవ భావితరాలకు అందించే అమూల్యమైన కానుక .... నల్లగొండ సమ్మయ్య

నెక్కొండ: నవంబర్ 19 (మహాప్రభ)

ప్రకృతిని కాపాడటం అంటే భవిష్యత్ తరాల మనుగడకు భరోసా కల్పించడమేనని, పచ్చదనాన్ని పెంపొందించే ప్రతి ప్రయత్నం సమాజానికి మేలు చేకూరుస్తుందని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత, ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఈదునూరి వెన్నెల జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం పాఠశాల ఆవరణలో పచ్చదనానికి ప్రతీకగా రావి మొక్కను నాటారు. నెక్కొండ పట్టణానికి చెందిన స్వర్గీయ ఈదునూరి బిక్షపతి, అమల దంపతుల కుమార్తె వెన్నెల జన్మదిన వేడుకలను ప్రకృతి పరిరక్షణ సందేశంతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. మమత సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా నల్లగొండ సమ్మయ్య,





ప్రధానోపాధ్యాయురాలు మమత మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన వృక్షసంపద మానవాళికి జీవనాధారమని, పర్యావరణ సమతుల్యతకు చెట్లే కీలకమని వివరించారు. నేటి కాలంలో పచ్చదనం పెంపొందించడం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలను నిరంతరం సంరక్షించినప్పుడే ఆశించిన పర్యావరణ ప్రయోజనాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు.

వీరనారుల స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న వెన్నెలకు ఈ సందర్భంగా ప్రత్యేక ఆశీస్సులు అందించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, కాకతీయ సామ్రాజ్యాన్ని పాలించిన వీరవనిత రాణి రుద్రమదేవి జన్మదినాల సందర్భంలో జన్మించడం విశేషమని పేర్కొన్నారు. ఆ మహనీయ మహిళల ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని విద్యారంగంలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

విద్యతో పాటు ఉన్నతమైన విలువలను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరురాలిగా ఎదగాలని, భవిష్యత్తులో తనదైన గుర్తింపును సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. వెన్నెల అనే పేరుకు అర్థం చేకూరేలా విజయాల కాంతులతో జీవితాన్ని ప్రకాశింపజేస్తూ తల్లిదండ్రులకు, జన్మభూమికి, విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుగులోత్ ధర్మ, దేవర రజిత, సీనియర్ జర్నలిస్ట్ ఈదునూరి మహేష్, వడ్డూరి కుమారస్వామి, పాఠశాల సిబ్బంది రాణి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

-ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 19, మహాప్రభ

భారత మాజీ ప్రధానమంత్రి, భారత ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ దేశానికి చేసిన అపారమైన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు.గురువారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ జెండా స్థూపం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ భారతదేశ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని, భారతదేశం–పాకిస్తాన్ యుద్ధ సమయంలో విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధికి ఆమె బలమైన పునాది వేశారని తెలిపారు. ఆమె కృషి కారణంగానే నేడు భారతదేశం అనేక దేశాలకు ఆదర్శంగా నిలుస్తూ వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, జాతీయ ఐక్యత, దేశ సమగ్రత కోసం ఇందిరా గాంధీ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పట్టుదల, చేసిన త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి దేవరకద్ర మున్సిపాలిటీ కౌన్సిలర్ కురువ బీరప్ప భీమయ్య రామంజి బాలరాజ్ ఫారుక్ బిస్ నరసింహారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.17 వేల కనీస వేతనం ఇవ్వాలి: బొల్లపల్లి రజిత

రామగిరి,నవంబర్ 19 మహా ప్రభ

మధ్యాహ్న భోజన కార్మికులకు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నెలకు రూ.17 వేల కనీస వేతనం చెల్లించాలని మండల అధ్యక్షురాలు బొల్లపల్లి రజిత డిమాండ్ చేశారు.తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 21న 14 మండలాల్లో పథకాన్ని నిలిపివేసి కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం రామగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. 24



ఏళ్లుగా పనిభారం పెరుగుతున్నా కేవలం రూ.3 వేల గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని, అల్పాహారం వడ్డించినా అదనపు పారితోషికం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.వంటకు అవసరమైన గ్యాస్, కోడిగుడ్లు,నిత్యావసర సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, బొల్లపల్లి లక్ష్మి,స్వరూప,భాగ్యలక్ష్మి,విమల, వసంత,విజయలక్ష్మి,అనిత తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ మండల ఎంపీడీవో కివినతి పత్రం అందజేసిన సీపీఐ జిల్లా నాయకుడు బూడిద సురేష్.



దేవరకొండ డివిజన్ నవంబర్ 19 (మహాప్రభ)
మర్రిగూడెం మండలం లో గ్రామపంచాయతీ నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గురువారం,సిపిఐ.జిల్లానాయకుడు అన్నారు.బూడిద సురేష్.మాట్లాడుతూ.ఖుదాభక్ష్ పల్లి గ్రామం లో పాత గ్రామ పంచాయతీ నిర్మాణం చేసే సమయంలో స్థలంఅవసరం నిమిత్తం గ్రామ పంచాయతీ నిర్మాణం కొరకు మరియు ఇతర ప్రభుత్వ అవసరాల నిమిత్తంమాయొక్కగ్రామానికి చెందిన నీల కమలమ్మ భర్త నరసింహ సర్వేనంబరు 322 లో 0.4 గుంటల భూమిని గ్రామ పంచాయతీ కి.కొనుగోలుచేయడంజరిగిందిఅట్టిస్థలంలోగ్రామపంచాయతీ ,బస్సు షెల్టర్ ఆ నిర్మాణం చేయగా మిగులు స్థలం కలదు అట్టి స్థలాన్ని మా గ్రామానికి చెందిన వ్యక్తి (ఉప సర్పంచ్)షేక్ షబ్బీర్ తండ్రి మైబిల్లి అక్రమంగా కబ్జా చేసి స్థలాన్నిఆక్రమించి నిర్మాణం చేపడుతున్నాడు. ఇట్టి విషయంపై వెంటనే చర్యలు తీసుకొని గ్రామ పంచాయతీకిఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఇట్టివిషయంపైగ్రామపంచాయతీ సెక్రటరీ కి, ఎం పి ఓ – డి పి ఓ కి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్థలం అని తెలిసికూడనిర్మాణానికి అనుమతిఇచ్చినసంబంధిత అధికారులను వెంటనే విధుల నుండి తొలగించాలి. ఈ కార్య క్రమంలోఏఐవైఎఫ్ మండల కార్య దర్శి ఇస్కిల్ల మహేందర్, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు జిల్లా తిరుమలేష్,కొంటెడ్డిగిరి తదితరులు పాల్గొన్నారు...

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, ఇందిరా గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఢిల్లీ రమేష్



దేవరకొండ నవంబర్ 19 (మహా ప్రభ)
దేశంలోని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి, బ్యాంకుల జాతీయీకరణకు శ్రీకారం చుట్టి, "రోటీ, కపడా ఔర్ మకాన్" నినాదంతో పేదల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానేత ఇందిరమ్మ. నిరుపేద దళిత, గిరిజన కుటుంబాలకు భూముల పంపిణీతో పాటు సామాజిక సమానత్వం, పేదల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీ

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దేశానికి ఆదర్శం

-ముదిగొండ ఎల్లేష్ మాదిగ
-ఎం.ఆర్.పి.ఎస్. దక్షిణ తెలంగాణ అధ్యక్షులు

దేవరకొండ
నవంబర్ 19(మహా ప్రభ)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దేశానికి ఆదర్శమని తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ పక్షాన ముదిగొండ ఎల్లేష్ మాదిగ అభినందనలు తెలియజేశారు, కటిక పేదరికంలో ఉన్న ప్రతి పేదవాడు ప్రమాదవశాత్తు చనిపోతే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు తీర్చడానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రాష్ట్రంలో నిరుపేదలకు పెద్దదిక్కుగా నిలుస్తుంది అని అన్నారు, దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అమలు చేయాలని అన్నారు, గతంలో ఉన్న రైతు బీమా పథకం కంటే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా చాలా బ్రహ్మాండంగా ఉందని అన్నారు, పేదల కంచంలో నాలుగు మెతుకులకు అవసరం వచ్చే ఈ ఈ పథకాన్ని రూపకల్పన చేసిన తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాం అని అన్నారు.

మెదక్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.



మెదక్ జిల్లా,-19నవంబర్ (మహాప్రభ)
గురువారం హైదరాబాద్ నుండి టూరిజం కార్పొరేషన్ మెంబర్స్ శ్రియా రెడ్డి, యాదగిరిలు మెదక్ పర్యాటక ప్రాంతాలను సందర్శించి తదుపరి మెదక్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ గారితో నేరుగా సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మెదక్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై డిపిఆర్ రూపొందించిన తీరుతెన్నులు టూరిజం అభివృద్ధి భవిష్యత్తు కార్యచరణ సంబంధించిన వివరాలను సుదీర్ఘంగా వివరించారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలు పర్యాటక శోభ ఉట్టిపడేలా తుది మెరుగులు, తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ ఎల్లయ్య, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు,ఈ డి యం సందీప్, గైడ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో భగ్గుమన్న రైతుల ఆగ్రహం..

బలవంతపు భూసేకరణను అడ్డుకుంటామని హెచ్చరిక!



రామాయంపేట, నవంబర్ 19 మహాప్రభ
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళనకు దిగారు.765DG జాతీయ రహదారి బైపాస్ కోర్ట్ల నిర్మాణం కోసం చేపడుతున్న భూసేకరణను వ్యతిరేకిస్తూ రైతులు తమ నిరసన వ్యక్తం చేశారు. తమ అంగీకారం లేకుండా బలవంతంగా భూములను సేకరించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.
న్యాయమైన పరిహారం కోసం RDO తో వాగ్వాదం:
ఈ సందర్భంగా మెదక్ RDO రమాదేవితో రైతులు వాగ్వాదానికి దిగారు. గతంలో అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా భూసేకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ భూములే జీవనాధారమని, వాటిని కోల్పోతే కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.
రైతుల డిమాండ్:
గతంలో ఇచ్చిన హామీ మేరకు సరైన నష్టపరిహారం చెల్లిస్తేనే భూములు ఇచ్చేందుకు అంగీకరిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, అయినా రైతులకు అన్యాయం జరిగే విధంగా భూసేకరణ చేపట్టడం సరికాదని వెల్లడించారు. భూములు కోల్పోయే రైతుల సర్వేను ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకుని నష్టపరిహారం విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ డిమాండ్ పై వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ఈ ఆందోళన స్థానికంగా చర్చనీయాంశమైంది.
– 765DG జాతీయ రహదారి బైపాస్ నిర్మాణంపై రైతుల ఆందోళన..
–హామీ మేరకు పరిహారం చెల్లిస్తేనే భూములిస్తామని స్పష్టీకరణ

ఆడానియా నారాయణ సింగ్ మృతి బాధాకరం

-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ నవంబర్ 19(మహా ప్రభ)
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన ఆడానియా నారాయణ సింగ్ మృతి చెందడం బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆడానియా నారాయణ సింగ్ మృతి వార్త తెలుసుకున్న రవీంద్ర కుమార్ కొండ భీమనపల్లి గ్రామానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడారి సైదులు యాదవ్, గుండాల వెంకట్ యాదవ్, వార్డు సభ్యులు కడారి అచ్చయ్య యాదవ్, ఉపాధ్యాయులు మాండన్ నారాయణ సింగ్, మాండన్ ధర్మేందర్ సింగ్, మాండన్ కిషన్ సింగ్, పగిళ్ల వెంకట్ రాములు, నారాయణ సింగ్, తోనగర్ ప్రతాప్, మాండన్ విజయ్ సింగ్, అడాన్య అరణ్ సింగ్, అడాన్య పవన్, మాండన్ శ్యాంసింగ్, అడాన్య సీతారాం సింగ్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ

-రూ.1,000 విలువైన 650 గ్రాముల కూరగాయల విత్తనాల మినీ కిట్ల పంపిణీ
-రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి -- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ, నవంబర్ 19:(మహా ప్రభ)
రైతుల సంక్షేమం, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఒక్కొక్కరికి రూ.1,000 విలువైన 650 గ్రాముల కూరగాయల విత్తనాల మినీ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా వర్షాధార పంటలైన పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.
కూరగాయల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని, ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలను సైతం స్వయంగా పండించుకోవచ్చని తెలిపారు. ఉద్యాన పంటల సాగుపై రైతులు ఆసక్తి పెంచుకోవాలని, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులు అందించే సూచనలు, సలహాలు పాటిస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుంటూ నష్టాలను నివారించుకోవాలని పేర్కొన్నారు.
రైతుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, దూదిపాల వేణుధర్ రెడ్డి, హనుమంతు, వెంకటేష్ గౌడ్, మేకల రాజేందర్ రెడ్డి, లోకసాని కృష్ణయ్య, కొర్ర రాంసింగ్, అంగిరేకుల నాగభూషణం, కాయితి నారాయణ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల అభివృద్ధికి మరో ముందడుగు





- నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



మహబూబ్‌నగర్ జిల్లా । దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 19 మహా ప్రభ
అడ్డాకుల: గ్రామీణ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రభుత్వ సేవలను గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలో అడ్డాకుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన భవనంలోకి ప్రవేశించిన ఎమ్మెల్యే కార్యాలయాన్ని ప్రారంభించి, వివిధ గదులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. గ్రామపంచాయతీ పరిపాలనకు అవసరమైన వసతులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అవసరమైన ప్రభుత్వ సేవలు స్థానికంగానే అందేలా పటిష్టమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం కేవలం పరిపాలనా కార్యకలాపాలకే పరిమితం కాకుండా.. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకే వేదికపై కలుసుకుని గ్రామ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించే కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో పంచాయతీ పాలన మరింత సౌకర్యవంతంగా సాగుతుందని, గ్రామ ప్రజలకు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు మెరుగైన అవకాశం కలుగుతుందని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రజలకు మెరుగైన పాలన అందించడం కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజినెస్

భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

-సెన్సెక్స్ 990 పాయింట్లు పైకి
-286 పాయింట్లు లాభపడిన నిఫ్టీ
-83,021కు చేరిన సెన్సెక్స్
-25,514 వద్ద స్థిరపడిన నిఫ్టీ
-విదేశీ మదుపర్ల భారీ కొనుగోళ్లతో జోరు
-అంతర్జాతీయంగా తగ్గిన ముడి చమురు ధరలు
-మదుపర్లకు కలిసొచ్చిన మార్కెట్ ర్యాలీ



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. కొనుగోళ్ల జోరుతో ప్రధాన సూచీలు గణనీయంగా పుంజుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 990 పాయింట్లు పెరిగి 83,021 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 286 పాయింట్లు లాభపడి 25,514 వద్ద స్థిరపడింది. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) భారీగా కొనుగోళ్లు చేపట్టడం మార్కెట్లకు ప్రధాన బలాన్నిచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడం కూడా మదుపర్లలో సానుకూల ధోరణిని పెంచింది. ఈ పరిణామాలతో కొనుగోళ్లకు ఆసక్తి పెరిగి సూచీలు రోజంతా ఉత్సాహంగా కదిలాయి. భారీ లాభాలతో మార్కెట్లు ముగియడంతో మదుపర్ల సంపద పెరిగింది.

పసిడి ధరలకు భారీ షాక్..

- ఒక్కరోజే రూ.2,570 పతనం!
-24 క్యారెట్ల పది గ్రాముల బంగారంపై భారీ తగ్గుదల
-రూ.1,30,690కు చేరిన పసిడి ధర
-22 క్యారెట్ల బంగారంపై రూ.2,350 కోత
-రూ.1,19,800 వద్ద కొనసాగుతున్న ధర
-కిలో వెండిపై రూ.5,000 తగ్గుదల
-రూ.1.80 లక్షలకు దిగివచ్చిన వెండి ధర
-బంగారం కొనుగోలుదారులకు కొంత ఊరట
-ధరలకు అదనంగా 3 శాతం జీఎస్టీ



హైదరాబాద్: బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి కొంత ఊరట లభించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.2,570 పడిపోయి రూ.1,30,690కు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.2,350 తగ్గి రూ.1,19,800 వద్ద కొనసాగుతోంది. ఒక్కరోజే ధరలు గణనీయంగా దిగివచ్చాయి. ఇటీవలి కాలంలో బంగారం ధరలు సామాన్య కొనుగోలుదారులకు భారంగా మారిన నేపథ్యంలో తాజా తగ్గుదల కొంత ఊరటనిస్తోంది. ముఖ్యంగా పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్నవారు ధరల కదలికలను ఆసక్తిగా గమనిస్తున్నారు. ధరలు తగ్గినప్పటికీ పది గ్రాముల పసిడి విలువ ఇంకా లక్ష రూపాయలకు పైనే ఉండటం గమనార్హం. కొనుగోలు చేసే ముందు తాజా ధరలను పరిశీలించాలని వ్యాపార వర్గాలు సూచిస్తున్నాయి. మరోవైపు వెండి ధర కూడా భారీగా తగ్గింది. కిలో వెండిపై రూ.5,000 తగ్గడంతో ప్రస్తుతం రూ.1,80,000 పలుకుతోంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా దిగిరావడంతో ఆభరణాల కొనుగోలుదారులు ఊరట పొందుతున్నారు. అయితే ధరల తగ్గుదల ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేదు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ప్రకటించిన ధరలు ప్రాంతాలను బట్టి స్వల్పంగా మారవచ్చు. అంతేకాకుండా బంగారం, వెండి కొనుగోలుపై వర్తించే పన్నులు, ఆభరణాల తయారీ చార్జీలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రకటించిన బంగారం ధరలకు అదనంగా 3 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. అందువల్ల కొనుగోలు సమయంలో తుది బిల్లును పరిశీలించడం అవసరం.

మళ్లీ పెరగనున్న వడ్డీ రేట్లు?

-భారత్‌లో మరోసారి వడ్డీ రేట్ల పెంపునకు అవకాశం
-75 బేసిస్ పాయింట్లు పెంచవచ్చని గోల్డ్‌మన్ సాక్స్ అంచనా
-6.25 శాతానికి చేరనున్న ఆర్‌బీఐ రెపో రేటు?
-2027 జూన్‌లోపు పెంపు ఉండొచ్చని విశ్లేషణ
-అమెరికాలోనూ వడ్డీ రేట్ల పెంపునకు సంకేతాలు
-మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే అవకాశం
-బాండ్ మార్కెట్లకు పెరగనున్న డిమాండ్
-పసిడి ధరలపై పడనున్న ప్రభావం



ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్‌తో పాటు అమెరికాలోనూ కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్ల పెంపు దిశగా అడుగులు వేయవచ్చన్న అంచనాలు ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రముఖ అంతర్జాతీయ ఆర్థిక సంస్థ గోల్డ్‌మన్ సాక్స్ అంచనా ప్రకారం.. 2027 జూన్‌లోపు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మరో 75 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును పెంచే అవకాశం ఉంది. అదే జరిగితే ప్రస్తుతం ఉన్న స్థాయి నుంచి రెపో రేటు 6.25 శాతానికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీ రేట్ల పెంపు దిశగా నిర్ణయం తీసుకోవచ్చన్న సంకేతాలు వెలువడుతున్నాయి. మరో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును పెంచే అవకాశాలు 97 శాతంగా ఉన్నట్లు అంచనాలు సూచిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం, మార్కెట్ పరిణామాలు కేంద్ర బ్యాంకుల నిర్ణయాలపై ప్రభావం చూపనున్నాయి. వడ్డీ రేట్లు పెరిగితే బాండ్ మార్కెట్లపై మదుపర్ల ఆసక్తి పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో పెట్టుబడుల ప్రవాహంలో మార్పులు చోటుచేసుకోవచ్చని అంచనా వేస్తున్నారు. మరోవైపు బాండ్లకు డిమాండ్ పెరగడం బంగారం వంటి విలువైన లోహాలపై ప్రభావం చూపవచ్చని చెబుతున్నారు. ఈ పరిణామాలతో పసిడి ధరలు తగ్గే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే వడ్డీ రేట్ల పెంపుపై తుది నిర్ణయాలు ఆయా దేశాల కేంద్ర బ్యాంకుల ద్రవ్య విధాన సమీక్షలపై ఆధారపడి ఉంటాయి. ప్రస్తుత అంచనాలు కార్యరూపం దాలిస్తే రుణాలు, పెట్టుబడులు, బాండ్ మార్కెట్లు, బంగారం ధరలపై ప్రభావం పడే అవకాశం ఉంది.

స్పోర్ట్స్

సిరాజ్‌ను అందుకే తుది జట్టు నుంచి తప్పించాం..

-సిరాజ్‌ను పక్కనపెట్టడం ఏమాత్రం తప్పు కాదన్న అసిస్టెంట్ కోచ్ కోటక్
-పిచ్ పరిస్థితులు, ఐదు రోజుల ఆటను దృష్టిలో ఉంచుకునే జట్టు ఎంపిక
-సిరాజ్ ప్రపంచ స్థాయి బౌలరే అయినా పరిస్థితుల కోసమే తప్పించామని వెల్లడి
-గడ్డి పిచ్‌పై ఇద్దరు సీమ్, ఇద్దరు స్వింగ్ పేసర్లతో బరిలోకి దిగిన భారత్
-కివీస్ టాప్ ఆర్డర్‌లో నలుగురు లెఫ్ట్‌హ్యాండర్లు ఉండటంతో సుందర్‌కు చోటు



న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను తుది జట్టు నుంచి తప్పించడంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టతనిచ్చాడు. సిరాజ్ ప్రపంచ స్థాయి బౌలర్ అయినప్పటికీ, పిచ్ పరిస్థితులకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నాడు. ఇందులో ఎలాంటి తప్పిదం లేదని అతడు గట్టిగా సమర్థించుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన కోటక్.. పేసర్ల ఎంపిక, జట్టు కూర్పు వెనుక ఉన్న వ్యూహాలను వివరించాడు. అనుభవజ్ఞుడైన సిరాజ్‌ను ఈ మ్యాచ్‌లో పక్కనపెట్టడం తప్పు కాదని కోటక్ స్పష్టం చేశారు. "నా దృష్టిలో ఇది ఏమాత్రం తప్పుడు నిర్ణయం కాదు. జట్టు యాజమాన్యం పిచ్ పరిస్థితులు, ప్రత్యర్థి బలాబలాలను అంచనా వేసి అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను బరిలోకి దించింది. ఇటీవల సిరాజ్ శ్రీలంకలో ఆడిన పరిస్థితులు వేరు, ఇక్కడి పరిస్థితులు వేరు. సిరాజ్‌కు ఎలాంటి సమస్యా లేదు. ఇది కేవలం పరిస్థితుల ఆధారంగా తీసుకున్న నిర్ణయం మాత్రమే" అని పేర్కొన్నారు. బేసిన్ రిజర్వ్ పిచ్‌పై దట్టమైన గడ్డి ఉండటం వల్ల వేగం, సీమ్, స్వింగ్ రాబట్టగల కాంబినేషన్‌కు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. ఇద్దరు సీమ్ బౌలర్లు, ఇద్దరు స్వింగ్ బౌలర్లు అవసరమనే ఉద్దేశంతోనే ఈ పేస్ దాడిని ఎంచుకున్నామన్నారు. కేవలం తొలి రోజు మాత్రమే కాకుండా ఐదు రోజుల ఆటను దృష్టిలో పెట్టుకుని బౌలర్లను ఎంపిక చేశామని వివరించారు. యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ వేగం తగ్గడంపై స్పందిస్తూ.. మూడో స్పెల్‌లో కాస్త వేగం తగ్గినా ఆరంభంలో మంచి వేగంతోనే బౌలింగ్ చేశాడని కోటక్ వెనకేసుకొచ్చారు. పిచ్‌పై గడ్డి ఉన్నప్పుడు బంతి నెమ్మదిగా వస్తే బ్యాటర్లకు షాట్లు ఆడే సమయం దొరుకుతుందని, అందుకే పేస్ చాలా కీలకమని పేర్కొన్నారు. రవీంద్ర జడేజాను కాదని వాషింగ్టన్ సుందర్‌ను ఏకైక స్పిన్నర్‌గా ఎంపిక చేయడంపై మాట్లాడుతూ.. న్యూజిలాండ్ టాప్ ఆర్డర్‌లో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉండటంతోనే ఆఫ్ స్పిన్నర్ అయిన సుందర్‌కు ప్రాధాన్యమిచ్చినట్లు స్పష్టం చేశారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్ ఆరంభంలో ప్రత్యర్థిని 70 పరుగులకే 5 వికెట్లతో దెబ్బకొట్టినప్పటికీ, ఆ తర్వాత నికోల్స్, ఫిలిప్స్ జోడీని విడదీయలేకపోవడంతో న్యూజిలాండ్ పుంజుకుంది. తొలిరోజు ఆటముగిసే సమయానికి 82 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసింది.

'టైమ్ 100 నెక్స్ట్-ఇండియా' జాబితాలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

-మారుతున్న భారతదేశానికి వైభవ్ ప్రతీక అంటూ ఆయుష్మాన్ ప్రశంసలు
-విభిన్నంగా ఆలోచించేవారికే భవిష్యత్తు సొంతమని పేర్కొన్న నటుడు
-జాబితాలో నిలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ ఛాంపియన్ డి.గుకేశ్
-క్రీడాకారులు సానియా మీర్జా, లవ్లీనా, మీరాబాయి చానులకు సైతం స్థానం
-దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే 100 మందితో కూడిన ప్రత్యేక జాబితా



భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును దక్కించుకున్నాడు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న 100 మంది అసాధారణ యువ నాయకులు, ఎదుగుతున్న ప్రతిభావంతులతో ప్రతిష్ఠాత్మక 'టైమ్' పత్రిక రూపొందించిన తొలి 'టైమ్ 100 నెక్స్ట్ - ఇండియా' జాబితాలో వైభవ్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా యువ బ్యాటర్‌ను ఆకాశానికెత్తుతూ ఒక ప్రత్యేకమైన నోట్‌ను రాశారు. వైభవ్ మారుతున్న నవ భారతానికి అసలైన ప్రతీక అని కొనియాడారు. మైదానంలో బ్యాట్ పట్టుకుని వైభవ్ బంతిని బాదుతున్నప్పుడు, విభిన్నంగా ఆలోచించే వారికే భవిష్యత్తు సొంతమని గుర్తుచేస్తాడని ఆయుష్మాన్ పేర్కొన్నారు. అతడు కేవలం క్రీడా విస్మయం మాత్రమే కాదని, అంతకుమించి ఎంతో విశిష్టమైన వ్యక్తిత్వమని ప్రశంసించారు. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడని, ఏడాది వ్యవధిలోనే రికార్డు స్థాయి ప్రదర్శనలతో దూసుకుపోతున్నాడని గుర్తుచేశారు. ప్రతిభ అనేది ఎక్కడి నుంచైనా పుట్టుకొస్తుందని చెప్పడానికి వైభవ్ ప్రయాణమే నిదర్శనమని, అతడి విజయాలు కోట్ల మంది భారతీయులకు పెద్ద కలలు కనే ధైర్యాన్ని ఇస్తాయని ఆయుష్మాన్ కొనియాడారు. అతడి అసలైన విజయం పరుగులు చేయడంలో మాత్రమే కాదని, అసాధారణ స్థాయికి ఎదిగే స్వేచ్ఛ దొరికినప్పుడు ఏం జరుగుతుందో చూపించాడని వ్యాఖ్యానించారు.

మా వాళ్లూ బాల్ ట్యాంపరింగ్ చేసేవారు.

పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ బాల్ ట్యాంపరింగ్‌పై చేసిన వ్యాఖ్యలు క్రికెట్ ప్రపంచంలో చర్చకు దారితీశాయి. గతంలో తమ జట్టు ఆటగాళ్లు బంతి ఆకారాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్‌కు బదులుగా కూల్‌డ్రింక్ బాటిల్ మూతలను ఉపయోగించేవారని ఆయన వెల్లడించాడు. ఇంగ్లండ్ పర్యటనల్లో ఈ తరహా చర్యలకు పాల్పడిన సందర్భాలున్నాయని తెలిపాడు. ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా తన తాజా ఆత్మకథ 'సబ్'లో 2018 కేప్‌టౌన్ శాండ్‌పేపర్ వివాదాన్ని ప్రస్తావించడంతో ఈ అంశం మళ్లీ చర్చలోకి వచ్చింది. అప్పట్లో బాల్ ట్యాంపరింగ్ విషయం ఆస్ట్రేలియా జట్టులోని అందరికీ తెలుసని, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్, స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్‌లను మాత్రమే బాధ్యులుగా నిలిపారని ఖవాజా పేర్కొన్నాడు. దీనిపై స్పందించిన అక్తర్ తన గత అనుభవాలను వెల్లడించాడు. గతంలో పాకిస్థాన్ ఆటగాళ్లు బంతిపై గీతలు పెట్టేందుకు బాటిల్ మూతలను ఉపయోగించేవారని అక్తర్ చెప్పాడు. బంతులను మార్చడం వంటి చర్యలు కూడా జరిగేవని వివరించాడు. ఇవి ఒకరిద్దరు ఆటగాళ్లు వ్యక్తిగతంగా తీసుకున్న నిర్ణయాలు కావని, జట్టు సభ్యులందరి ఆమోదంతోనే జరిగేవని పేర్కొన్నాడు. టెస్టు క్రికెట్‌లో రివర్స్ స్వింగ్ ఎంతో కీలకమని, దాన్ని రాబట్టాలనే ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడేవారని తెలిపాడు. ట్యాంపరింగ్ వ్యవహారం జట్టులోని అందరికీ తెలిసే ఉంటుందన్న ఖవాజా అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నట్లు అక్తర్ చెప్పాడు. అయితే, పాత విషయాలను ఇప్పుడు బయటపెట్టడం వల్ల అనవసర గందరగోళం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డాడు. నిజాలను వెల్లడించడం తప్పు కాకపోయినా, వాటిని ప్రస్తావించిన సమయం సరైనది కాదని వ్యాఖ్యానించాడు. తమ జట్టులో గతంలో ఎవరు ఏం చేశారో తనకు పూర్తిగా తెలుసునని, అయితే సహచరుల పేర్లను బహిరంగంగా వెల్లడించడానికి ఇష్టపడటం లేదని అక్తర్ స్పష్టం చేశాడు. క్రికెట్‌కు, ముఖ్యంగా పాకిస్థాన్ క్రికెట్‌కు జరగాల్సిన నష్టం ఇప్పటికే జరిగిపోయిందని అన్నాడు. పాత వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి అనవసర రాద్ధాంతం చేయకుండా ఈ అంశాన్ని ఇక్కడితో వదిలేయాలని సూచించాడు.





అందుకే టాలీవుడ్‌కు దూరం..!

- క్లారిటీ ఇచ్చిన శ్రీలీల

అచ్చ తెలుగందం శ్రీలీల గత కొంతకాలంగా తెలుగు సినిమాలను తగ్గించింది. దీంతో ఆమె టాలీవుడ్‌కు దూరమవుతున్నదా అని అభిమానుల్లో చర్చ మొదలైంది. తాజా ఇంటర్వ్యూలో ఈ ప్రశ్నకు సమాధానమిచ్చిందీ భామ. మెడిసిన్ చదువు, ఇంటర్న్‌షిప్ కారణంగా రెండేళ్ల పాటు ముంబయిలో ఉండాల్సి రావడంతో తెలుగులో కొత్త సినిమాలను అంగీకరించలేకపోయానని చెప్పింది.అంతకుమించి తెలుగుకు దూరం కావడానికి పెద్ద కారణాలు లేవని వివరించింది. సినిమాల జయాపజయాల గురించి మాట్లాడుతూ 'చాలా చిన్న వయసులో నటిగా ప్రయాణాన్ని మొదలుపెట్టాను. కెరీర్ తొలిరోజుల్లో సినిమాల ఎంపిక విషయంలో నాకు పెద్దగా స్పేచ్ఛ ఉండేది కాదు. తొలిరోజుల్లో వచ్చిన అవకాశాలను అంగీకరిస్తూ ముందుకెళ్లా. కొన్ని సినిమాల తర్వాత తప్పులు ఎక్కడ జరుగుతున్నాయో అర్థమైంది. ఇప్పుడు సినిమాల ఎంపికలో పరిణతి వచ్చింది' అని శ్రీలీల చెప్పింది.

తండ్రీకూతుళ్ల కథతో కింగ్ 100?



అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున నూరవ చిత్రం 'కింగ్ 100' ఇంకొన్ని వారాల్లో విడుదల కానున్నది. దీంతో ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ల కోసం ఆడియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. ఇది తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో సాగే కథట. ఇందులో నాగార్జున కూతురుగా సుష్మిత భట్ నటిస్తున్నారు. వారిద్దరి పాత్రల ఎమోషన్సే సినిమాకు ప్రధాన బలమట.ఇక టబు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఇందులో ఆమె మహంతి ఝాన్సీరాణిగా ప్రతినాయిక పాత్రలో కనిపిస్తారట. ఒకప్పటి రొమాంటిక్ జోడీ అయిన నాగార్జున, టబు.. ఈ సినిమాలో హీరో, విలన్‌గా కనిపించడం ఆసక్తికరమైన విషయం. కథాపరంగా వీరిద్దరి మధ్య భీకరమైన పోరు ఉండబోతున్నదని ఇన్‌సైడ్ టాక్. ఇంకా ఐశ్వర్యరాజేష్, అశోక్ సెల్వన్, రవీంద్ర విజయ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా విడుదల కానున్నది. ఈ చిత్రానికి కెమెరా: రాజా మహదేవన్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, నిర్మాణం: అన్నపూర్ణ స్టూడియోస్, దర్శకత్వం: రా.కార్తీక్.

'వారణాసి' రిలీజ్ డేట్ మారనుందా?



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న 'వారణాసి' సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ ఇటీవలే షూటింగ్‌ను పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీ మారే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. తొలుత ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం వచ్చే ఏడాది జూలై 30న రిలీజ్ చేయబోతున్నట్లు తెలిసింది.దర్శకుడు రాజమౌళి తన ప్రతి సినిమాను విజువల్‌గా కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటారు. సినిమా నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో సినిమాను తీర్చిదిద్దుతారు. 'వారణాసి' విషయంలో ఆయన మరింతగా శ్రద్ధ తీసుకుంటున్నారని, అందుకే రిలీజ్ డేట్ వాయిదా పడే అవకాశం ఉందని ఫిల్మ్‌నగర్ టాక్. అయితే ఈ విషయంలో వాస్తవమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

మాస్ యాక్షన్ విందుతో బెల్లంకొండ

'టైసన్ నాయుడు' టీజర్.!



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో, దర్శకుడు సాగర్ కె. చంద్ర తెరకెక్కిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టైసన్ నాయుడు'. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (సూ) పోలీస్ ఆఫీసర్ పాత్రలో పవర్‌ఫుల్ లుక్‌తో కనిపించనున్నారు.నేహా శెట్టి, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో నరేష్, రావు రమేష్, సునీల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మదరాసి రబ్బరు బొమ్మ' పాటకు మంచి స్పందన లభించగా, తాజా టీజర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. త్వరలోనే చిత్ర విడుదల తేదీపై మేకర్స్ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.

చాలా ప్రాక్టికల్‌గా ఆలోచిస్తున్న

శృతి హాసన్..



ఇండస్ట్రీలో ఒక స్టార్ కిడ్‌గా తన కెరీర్ పీక్ స్టేజ్‌ను, ఆ తర్వాత ఎదురయ్యే సవాళ్లను శృతి హాసన్ చాలా ప్రాక్టికల్‌గా అర్థం చేసుకున్నారని ఆమె ఇటీవల ఎంచుకుంటున్న పాత్రలు స్పష్టం చేస్తున్నాయి. హీరోయిన్‌గా ఆఫర్లు తగ్గుతున్న తరుణంలో, ఆమె కేవలం లీడ్ రోల్స్‌కే పరిమితం కాకుండా, తెరపై తన ఉనికిని చాటుకునేందుకు విభిన్నమైన మార్గాలను ఎంచుకుంటున్నారు. వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, సలార్ వంటి భారీ చిత్రాలలో నటించినప్పటికీ, అందులో ఆమె పాత్రలకు పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం గమనార్హం. అయినా సరే, స్క్రీన్ మీద కనిపించి ప్రేక్షకులను అలరించాలనే ఉద్దేశంతో ఆమె ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. అంతేకాకుండా, స్పెషల్ సాంగ్స్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. నాని మూవీ హాయ్ నాన్నలో తన డ్యాన్స్‌తో థియేటర్లలో అభిమానులకు మంచి ట్రీట్ ఇచ్చారు. అలాగే, ఇటీవల విడుదలైన పెద్ది సినిమాలో కూడా అద్భుతమైన స్పెషల్ మాస్ నెంబర్ చేశారు. ప్రత్యేక గీతాలతో పాటు, కథకు కీలకమైన సహాయక పాత్రలను చేయడానికి కూడా శృతి ఏమాత్రం వెనుకాడట్లేదు. గత ఏడాది వచ్చిన కూలిలో ఒక డిఫరెంట్, క్రూషియల్ రోల్ పోషించిన శృతి హాసన్, ఇప్పుడు దుల్కర్ సల్మాన్ ఆకాశంలో ఒక తార సినిమాలో కూడా కథకు ఎంతో అవసరమైన ఒక ముఖ్యమైన క్యారెక్టర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫేడవుట్ అయి ఇండస్ట్రీకి దూరమయ్యే కంటే, పాత్ర ఏదైనా సరే, నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేయడం కెరీర్‌కు ఎంతో ప్లస్ అవుతుందని ఆమె భావిస్తున్నారు. ఇలాంటి ప్రాక్టికల్ అడుగుల వల్లే శృతి హాసన్ ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com